జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 165 విశాఖపట్నం | మంగళవారం 01 మార్చి 2022 | 8 పేజీలు | వెల : 5.00



# యుద్ధంపై మోడీ ప్రత్యేక సమావేశం..

## ఉక్రెయిన్ సరిహద్దు దేశాలకు కేంద్ర మంత్రులు..

ఢిల్లీ: ఉక్రెయిన్ సంక్షోభంపై ప్రధాని మోడీ కేంద్ర మంత్రులతో అత్యవసర భేటీ నిర్వహించారు. ఈ సమావేశంలో భారతీయ విద్యార్థులపై దాడి అంశంపై చర్చించారు. భారతీయ విద్యార్థులకు కాపాడేందుకు ఉక్రెయిన్ సరిహద్దు దేశాలకు కేంద్ర మంత్రులు వెళ్లాలని నిర్ణయించారు. విద్యార్థుల తరలింపు ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించాలని కేంద్ర మంత్రుల్ని ఆదేశించారు. ప్రధాని మోడీ ఆదేశాలతో.. రుమేనియా, హంగేరీ, పోలాండ్ దేశాలకు కేంద్రమంత్రులు వెళ్లనున్నారు. ఆపరేషన్ గంగ పేరుతో ఉక్రెయిన్‌లో చిక్కుకున్న భారతీయ విద్యార్థుల్ని స్వదేశానికి తీసుకొచ్చే పనిలో మరింత వేగం పెంచాలని మంత్రులను ఆదేశించారు. మిగిలిన వారిని స్వదేశానికి తీసుకొచ్చేందుకు ఉన్న సమస్యలపై ఈ భేటీలో విస్తృతంగా చర్చ జరిగింది. ఇప్పటికే వెయ్యిమందికిపైగా స్వదేశానికి తీసుకొచ్చారు. మిగిలిన వారిని తరలించాల్సి ఉన్నది. ఇరుదేశాల మధ్య జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రష్యా అధ్యక్షుడు పుతిన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్‌స్కీతో ఇప్పటికే ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడారు. చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. చిక్కుకున్న భారతీయులపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అధికారిక వర్గాల సమాచారం ప్రకారం, చిక్కుకుపోయిన భారతీయులను రక్షించడానికి కేంద్ర మంత్రులను ఉక్రెయిన్ పొరుగు దేశాలకు కూడా పంపిచనున్నారు. ఈ మంత్రుల జాబితాలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, కేంద్ర మంత్రులు హర్దీప్ సింగ్ పూరి, కిరణ్ రిజిజు కూడా ఉన్నారని సమాచారం. వారు పొరుగు దేశాలైన రొమేనియా, హంగేరి, పోలాండ్‌లను సందర్శించవచ్చు. ఉక్రెయిన్‌లో మిలటరీ ఆపరేషన్ ప్రారంభమైన కొద్దిసేపటికే విదేశాంగ మంత్రిత్వ శాఖ ఉక్రెయిన్‌లో సుమారు 16,000 మంది భారతీయులు చిక్కుకున్నట్లు తెలిపింది. వీరిలో 16,000 మంది విద్యార్థులు ఉన్నారు. వారిని త్వరగా రక్షించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసింది. రష్యాతో కొనసాగుతున్న భారతీయ విద్యార్థుల విమానం ఢిల్లీకి చేరుకుంది. ఇందులో 249 మంది భారతీయులతో బుకారెస్ట్ నుంచి ఐదవ విమానం సోమవారం ఉదయం ఆపరేషన్ గంగా కింద ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకుంది. విమానాశ్రయంలో ఆయనకు అధికారులు, బంధువులు స్వాగతం పలికారు. ఢిల్లీ చేరుకున్న విద్యార్థులు వివిధ రాష్ట్రాలకు చేరుకునేలా ఏర్పాట్లు కూడా చేశారు. ఇప్పటి వరకు 2 వేల మందికి పైగా ఉక్రెయిన్ నుండి భారత దేశానికి తిరిగి తీసుకువచ్చారని, వారిలో ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నారని చెప్పండి.

### చిరు వ్యాపారులకు అండగా నిలవడమే..

# జగనన్న తోడు లక్ష్యం: జగన్

తాడేపల్లి: రోడ్ల పక్కన, తోపుడు బండ్లపై పండ్లు, కూరగాయలు అమ్ముకునే చిన్న చిన్న వ్యాపారులు మరో 5,10,462 మందికి ప్రభుత్వం రూ.510.46 కోట్ల వడ్డీ లేని రుణాల పంపిణీకి శ్రీకారం చుట్టింది. తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుంచి మూడో విడత రుణాల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ.. చిరు వ్యాపారులకు అండగా నిలవడమే జగనన్న తోడు లక్ష్యమని తెలిపారు. చిరు వ్యాపారులు తమకు తాము ఉపాధి కల్పించుకోవడం గొప్ప విషయమని అన్నారు. లక్షల మంది చిరు వ్యాపారులు స్వయం ఉపాధి పొందుతున్నారని పేర్కొన్నారు. వారి కాళ్లమీద వారు నిలబడడానికి ఎంతగానో ఈ పథకం ఉపయోగపడుతుందని అన్నారు.

**పాదయాత్రలో చిరు వ్యాపారుల కష్టాలు చూశా**

పాదయాత్రలో చిరు వ్యాపారుల కష్టాలు చూశానని సీఎం వైఎస్ జగన్ తెలిపారు. చిరు వ్యాపారులకు ఏదైనా చేయాలనే ఉద్దేశంతోనే జగనన్న తోడు పథకం తీసుకొచ్చామని అన్నారు. రుణాలు క్రమం తప్పకుండా చెల్లిస్తుంటే మీకు మళ్లీ రుణం ఇస్తామని చెప్పారు. ఇప్పటి వరకూ 14 లక్షల మందికి మంచి చేయగలిగామని అన్నారు. మూడో విడత కింద 5,10,462 మంది చిరు వ్యాపారులకు లబ్ధి చేకూరనుందని తెలిపారు.

**గ్రామ సచివాలయంలో అన్ని రకాల సహాయం**

పూర్తి వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తూ ఒక్కొక్కరికి రూ.10వేల రుణం అందజేస్తోందని తెలిపారు.




వడ్డీ రీఎంబర్స్‌మెంట్ రూ.16.16 కోట్లు కలిపి మొత్తం రూ.526.62 కోట్లు లబ్ధి చేకూరుతుందని అన్నారు. అర్హులై ఉండి రుణం రాకపోతే.. గ్రామ సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారులకు సందేహాలుంటే 08912890525కు కాల్ చేసి నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. గ్రామ సచివాలయంలో అన్ని రకాల సహాయం దొరుకుతుందని అన్నారు. ఎటువంటి అవినీతికి తావులేకుండా లబ్దిదారులకు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఎవరికైనా డబ్బులు రాకుంటే మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

**పేదలను ప్రభుత్వం అక్కున చేర్చుకుంది**

కోవిడ్ కారణం (మిగతా 2లో..)

### బహుజన స్ఫూర్తిని అందించేందుకే..

# ప్రశ్న మాది.. లక్ష్య మీది కార్యక్రమం

**అంబేద్కర్ టీవీ చైర్మన్ డాక్టర్ కె.శివభాగ్యరావు**

విశాఖపట్నం, ఫిబ్రవరి 28 (ప్రజాపాలన బ్యూరో ) :బహుజన మహనీయుల సామాజిక స్ఫూర్తిని, ఆశయాలను ప్రజలకు అందించే లక్ష్యం తో మీలో ఎవరు లెజెండ్ బహు జన్? ప్రశ్న మాది.. లక్ష్య మీది. అనే సరికొత్త ప్రోగ్రాంను ఏప్రిల్ 14న హైదరాబాద్ లో ప్రారంభిస్తున్నామని








### టంగుటూరులో ఈతకు వెళ్లి.. ముగ్గురు విద్యార్థుల మృతి

టంగుటూరు : ప్రకాశం జిల్లా టంగుటూరు మండలంలోని ఎం.నిడమానూరులో తీవ్ర విషాదం అలుముకుంది. ఆదివారం అదృశ్యమైన ముగ్గురు విద్యార్థులు మూసీ నదిలో విగతజీవులుగా కనిపించారు. పొందూరు సమీపంలోని పొదవారిపాలెం వద్ద మూసీ వాగులో ముగ్గురు విద్యార్థుల మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతులను వాసు (15), జగన్ (12), మహేశ్ (13)గా గుర్తించారు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. ముగ్గురు విద్యార్థులు నిడమానూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్నారు. ఈ క్రమంలో ఆదివారం సెలవు కావడంతో మధ్యాహ్నం వేళ క్రికెట్ ఆడేందుకు (మిగతా 2లో..)

# గగనతలంలో భీకరపోరు

## కైవ్‌లో వైమానిక దాడుల హెచ్చరికలు



కైవ్: ఉక్రెయిన్ దేశంపై రష్యా యుద్ధం ఐదోరోజు కూడా కొనసాగుతోంది. గగనతలంలో ఇరుదేశాల బలగాలు భీకరపోరుకు దిగాయి. ఉక్రెయిన్ రాజధాని కైవ్ నగరంపై సోమవారం వైమానిక దాడులు చేస్తామని రష్యా ప్రకటించింది. ఉక్రెయిన్ పై రష్యా చేస్తున్న యుద్ధంపై లైవ్ అప్ డేట్స్ ఇలా ఉన్నాయి..రష్యా సైన్యం జరిపిన దాడితో ఉక్రెయిన్ దేశంలో 352 మంది పౌరులు కూడా మరణించారు. మరో వైపు బెలరస్ సరిహద్దులో రష్యాతో శాంతి చర్చలు జరపడానికి ఉక్రెయిన్ అంగీకరించింది. రష్యా సైనిక దాడికి నిరసనగా యూరోపియన్ దేశాలతోపాటు ఉక్రెయిన్, బెల్జియం, ఫిన్లాండ్, కెనడా దేశాలు రష్యా విమానాలకు తమ గగనతలాన్ని మూసివేశాయి. అమెరికా నేతృత్వంలోని పాశ్చాత్య దేశాలు రష్యాపై కొత్త ఆర్థిక ఆంక్షలను కూడా ప్రకటించాయి. రొమేనియా నుంచి 249 మంది భారతీయులతో బయలుదేరిన విమానం ఢిల్లీలో దిగింది. ఉక్రెయిన్‌లోని చెర్నిహివ్‌లోని రెసిడెన్షియల్ భవనంపై రష్యా క్షిపణి దాడి చేసింది. ఈ దాడిలో భవనంలోని రెండు అంతస్తుల్లో మంటలు చెలరేగాయి. అమెరికా అధ్యక్షుడు బిడెన్ ఉక్రెయిన్‌పై సోమవారం నాటో నేతలతో సమావేశం కానున్నారు. యూరోపియన్ యూనియన్ తన భూభాగంలో ల్యాండింగ్, టేకాఫ్, ఎగురుతున్న రష్యన్ విమానాలను నిషేధించింది. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ రష్యా ఆస్తుల నిర్వహణకు సంబంధించిన కార్యకలాపాలను యూరోపియన్ యూనియన్ నిషేధించింది. ఉక్రెయిన్ రాజధాని కైవ్, ఖార్కివ్‌లలో పేలుళ్లు వినిపించాయని ప్రభుత్వ ఏజెన్సీ తెలిపింది.

# విజయసాయిరెడ్డికి జగన్ కీలక బాధ్యతలు



అమరావతి: ఏపీ సీఎం జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎంపీ విజయసాయిరెడ్డికి పార్టీ అన్ని అనుబంధ విభాగాలను అప్పగించారు. ఈ విభాగాలకు విజయసాయిని ఇంఛార్జిగా నియమిస్తూ జగన్ ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం విజయసాయిరెడ్డి వైసీపీ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. జగన్ తీసుకున్న ఈ నిర్ణయంతో విజయసాయిరెడ్డి ఇక నుంచి పార్టీకి చెందిన అన్ని అనుబంధ విభాగాలను కూడా చూసుకోనున్నారు. గతంలో విజయసాయికి ఉత్తరాంధ్ర జిల్లాల ఇంఛార్జి బాధ్యతలు అప్పగించిన సీఎం జగన్.. కొంతకాలం క్రితం ఆ బాధ్యతల నుంచి తొలగించారు. తాజాగా వైసీపీకి చెందిన అన్ని అనుబంధ విభాగాలను అప్పగించడంతో విజయసాయిరెడ్డిపై బాధ్యతలు మరింత పెరగనున్నాయి.



## జగనన్న తోడు లక్ష్యం: జగన్

(మొదటి పేజీ తరువాయి)

చిరు వ్యాపారులు బాగా దెబ్బతిన్నారని సర్వేల్లో చూశానని సీఎం వైఎస్ జగన్ తెలిపారు. నిరుపేదల కుటుంబా లను కాపాడేందుకు సంక్షేమ పథకాలను అమలు చేశామని అన్నారు. అవినీతికి తావులేకుండా పేదలకు రూ. 1.29 లక్షల కోట్లు అందించామని తెలిపారు. మిగతా రాష్ట్రాల్లో కంటే పేదలను మన రాష్ట్ర ప్రభుత్వం అక్కున చేర్చుకుందని అన్నారు. ఈ పథకం కింద ఇప్పటికే తొలి విడత 5,35, 112 మందికి, రెండో విడత 3,70,517 మందికి.. రెండు విడతల్లో మొత్తం 9,05,629 మందికి రుణాలను అందజేసింది. చిరు వ్యాపారులను ఆదుకునేం దుకు 2020 నవంబర్ 25న ఏపీ ప్రభుత్వం ప్రత్యేకంగా 'జగనన్న తోడు' పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే.

## ముగ్గురు విద్యార్థుల మృతి

(మొదటి పేజీ తరువాయి)

పొందూరు పంచాయతీ పొదవారిపాలెం సమీపంలోని మూసీ వాగు వద్దకు వెళ్లారు. అనంతరం ముగ్గురు విద్యార్థులు స్నానం కోసం నదిలో దిగారు. అయితే.. సమీపంలో వ్యవసాయ పనులు చేస్తున్న రైతులు వారిని చూసి.. గద్దించి పంపారు. అయితే.. సాయంత్రమైనా ముగ్గురు కూడా ఇళ్లకు చేరకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందారు. చుట్టు పక్కల గాలించినప్పటికీ.. వారి ఆచూకీ లభ్యం కాలేదు. అనంతరం మూసీ వాగు వద్దకు వచ్చినట్టు తెలుసుకుని అక్కడికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు గజఈతగాళ్లతో గాలించారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం మొదట రెండు మృతదేహాలు లభించాయి. అనంతరం మరో మృతదేహం కూడా లభ్యం అయినట్లు పోలీసులు తెలిపారు. ఒకే గ్రామానికి చెందిన ముగ్గురు విద్యార్థులు మృతిచెందడంతో ఎం.నిడమానూరులో తీవ్ర విషాదం అలుముకుంది. తమ బిడ్డల మృతదేహాలను చూసి తల్లీదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు.

## జిల్లాకేంద్రం కోరుతూ డప్పులతో నిరసన



నరసాపురం, ఫిబ్రవరి 28 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురం జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ అఖిలపక్ష జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాలకు మద్దతుగా స్థానిక అంబేద్కర్ సెంటర్లోని దీక్షా శిబిరం వద్ద సోమవారం వనితా క్లబ్ ఆధ్వర్యంలో వనితా క్లబ్ జోనల్ చైర్మన్, రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి నేతృత్వంలో వనితా క్లబ్ మహిళలు డప్పులు వాయిస్తూ నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ జిల్లా కేంద్రంపై ప్రభుత్వం చేసిన పొరపాటును సరిదిద్దుకొని తక్షణమే నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి అఖిలపక్ష నేతలు నెక్కంటి సుబ్బారావు, పొత్తూరి రామరాజు, రాయుడు శ్రీరాములు, కొల్లు పెద్దిరాజు, కంచర్ల నాగేశ్వరరావు, అరేటి మృత్యుంజయరావు, మల్లాడి మూర్తి, తాడివాడ రమేష్ తదితరులు సంఘీభావం ప్రకటించారు.

## ఆదాయవనరులను మెరుగుపరిచాం

### పారదర్శకమైన అభివృద్ధికి కృషిచేస్తున్నాం మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే అంబటి

సత్తెనపల్లి: ప్రజాపాలన : గతానికి భిన్నంగా పారదర్శంగా అభివృద్ధి చేస్తూ, మున్సిపాలిటీకి ఆదాయ వనరులను మెరుగుపరిచామని శాసనసభ్యులు అంబటి రాంబాబు పేర్కొన్నారు. సోమవారం పురపాలక కౌన్సిల్ సమావేశంలో ఆయన ఎక్స్ అఫిషియో సభ్యుని హొదాలో పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశానికి కౌన్సిల్ చైర్పర్సన్ చల్లంచర్ల లక్ష్మీతులసి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ గత పాలకులు పట్టణపరిధిలోని ప్రచార హోర్డింగ్‌లపై వచ్చే ఆదాయాన్ని రెండేళ్లపాటు నిర్లక్ష్యంగా వదిలేశారని, బకాయిలు సైతం పేరుకుపోయిన తరుణంలో మేము అధికారంలోకి వచ్చిన తర్వాత హోర్డింగ్‌లకు యేడాదికి రూ. 5 లక్షలు, చిన్న ప్రకటనల ద్వారా రూ. 2.50 లక్షల ఆదాయం సమకూరేలా చేశామన్నారు. పెండిరగ్‌లో ఉన్న బకాయిలను కూడా వసూలు చేయించామన్నారు. జనసేన పార్టీ కౌన్సిలర్ రంగిశెటి సుమన్ మాట్లాడుతూ హోర్డింగ్‌లు ఎన్ని ఉన్నాయి. వాటి ఆదాయం ఎంత వస్తుందని ప్రశ్నించగా శాసనసభ్యులు వారు పై విధంగా స్పందించారు. సుమన్ మాట్లాడుతూ బడ్జెట్‌లో ప్రస్తావించిన అంశాలపై పలు అనుమానాలను లేవనెత్తారు. చలివేంద్రాల నిర్వహణకు రూ. 12 లక్షలు ఖర్చు చూయిస్తున్నారని, పబ్లిక్ ట్యాప్‌లను నిర్వహణను ఎందుకు చేయడం లేదన్నారు. అంచనాల్లోటెలిఫోన్ బిల్లులు లక్షల్లో పేర్కొన్నారని, ఇంకా ల్యాండ్ లైండ్ ఫోన్‌లు వినియోగిస్తున్నారా అని ప్రశ్నించారు. మున్సిపల్ కమీషరన్ కె షమ్మీ మాట్లాడుతూ ఇంటర్‌నెట్ వినియోగం ల్యాండ్ లైన్ ఫోన్‌ల ద్వారానే జరుగుతోందన్నారు. ఇంటర్‌నెట్, ఫోన్ బిల్లులు వేరువేరుగా నమోదు చేయడం జరుగుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ మేరీ గ్రేస్ మాట్లాడుతూ గార్బేజ్ దగ్గర సిసి కెమేరాల ఏర్పాటు ఆవశ్యకతను ప్రశ్నించారు. అనంతరం గత యేడాది ఖర్చును, అంచన బడ్జెట్‌ను సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఈ సభలో వైస్ చైర్మన్‌లు షేక్ నాగూర్ మీరాన్, కోటేశ్వరరావు నాయక్, కౌన్సిలర్‌లు అచ్యుత శివప్రసాద్, ఆకుల రమేష్, అవ్వారు శ్రీను, గుజ్జర్లపూడి ఆనంద్, మున్సిపల్ అధికారులు తదితరులున్నారు.

## బహుజన స్ఫూర్తిని అందించేందుకే..

# ప్రశ్న మాది.. లక్ష మీది కార్యక్రమం



(మొదటి పేజీ తరువాయి)

అంబేద్కర్ టీవీ చైర్మన్ డాక్టర్ కె. శివ భాగ్యరావు అన్నారు. సోమవారం సాయంత్రం విశాఖ అంబేద్కర్ టీవి, స్నేహ టీవీ కార్యాలయం లో ఈ ప్రత్యేక కార్యక్రమం పై సమీక్షా సమావేశాన్ని పూలే అంబేద్కర్ రాజ్యాధికార సంబందించిన ప్రశ్నవలి, కార్యాచరణ ను సిద్ధం చేయాలని పార్స్ కమిటీ కి సూచించారు. ఈ సమావేశం లో పార్స్ కమిటీ నాయకులు స్నేహ సి. ఇ. వో. పున్నారావు, పార్స్ కమిటీ జాతీయ కన్వీనర్ డాక్టర్. సీతా మహాలక్ష్మి, మాన్ ఫెస్టో కమిటీ చైర్మన్ డాక్టర్ పెద్దపల్లి అప్పారావు, ప్రోగ్రాం చైర్మన్ ఆచార్య ఆర్. శ్యాం సుందర్, పార్స్ నాయకురాలు ఎన్. సంధ్య, వై. యామిని పద్మ ప్రియ, ఎస్. వి. పద్మావతి, జగదాంబ సోమయజుల సాయి జగతి తదితరులు పాల్గున్నారు. స్లగ్. విఎస్పీ చైర్మన్ మీటింగ్ బ్యూరో.. కూన కాళిదాస్ వీడియో.. మౌలానా యాంకర్ బహుజన మహనీయుల సామాజిక స్ఫూర్తి ని, ఆశయాలను ప్రజలకు అందించే లక్ష్యం తో మీలో ఎవరు లెజెండ్ బహు జన్? ప్రశ్న మాది.. లక్ష మీది. అనే సరికొత్త ప్రోగ్రాం ను ఏప్రిల్ 14న హైదరాబాద్ లో ప్రారంభిస్తున్నామని అంబేద్కర్ టీవీ చైర్మన్ డాక్టర్ కె. శివ భాగ్యరావు అన్నారు. సోమవారం సాయంత్రం విశాఖ అంబేద్కర్ టీవి, స్నేహ టీవీ కార్యాలయం లో ఈ ప్రత్యేక కార్యక్రమం పై సమీక్షా సమావేశాన్ని పూలే అంబేద్కర్ రాజ్యాధికార సంబందించిన ప్రశ్నవలి, కార్యాచరణ ను సిద్ధం చేయాలని పార్స్ కమిటీ కి సూచించారు. ఈ సమావేశం లో పార్స్ కమిటీ నాయకులు స్నేహ సి. ఇ. వో. పున్నారావు, పార్స్ కమిటీ జాతీయ కన్వీనర్ డాక్టర్. సీతా మహాలక్ష్మి, మాన్ ఫెస్టో కమిటీ చైర్మన్ డాక్టర్ పెద్దపల్లి అప్పారావు, ప్రోగ్రాం చైర్మన్ ఆచార్య ఆర్. శ్యాం సుందర్, పార్స్ నాయకురాలు ఎన్. సంధ్య, వై. యామిని పద్మ ప్రియ, ఎస్. వి. పద్మావతి, జగదాంబ సోమయజుల సాయి జగతి తదితరులు పాల్గున్నారు.

## పెనమలూరు అసెంబ్లీ అధ్యక్షుడిగా కాకాని ప్రసాదరావు



ఫిబ్రవరి 28 ప్రజాపాలన ప్రతినిధి : పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి(పార్స్) కృష్ణ జిల్లా పెనమలూరు అసెంబ్లీ అధ్యక్షులుగా కాకాని ప్రసాదరావు నియమితులయ్యారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ పార్స్ వైస్ ప్రెసిండెంట్ నమ్మి అప్పారావు, కాకాని ప్రసాదరావు ను కృష్ణ జిల్లా పెనమలూరు అసెంబ్లీ అధ్యక్షులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అధ్యక్షులుగా కాకాని ప్రసాదరావు, రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్, అసెంబ్లీ, జిల్లా, మండలాల్లో నాయకత్వాన్ని తయారు చేయాలని తద్వారా బహుజన రాజ్యాధికార ఆవశ్యకతను గుర్తించే విధంగా కృషి చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాకాని ప్రసాదరావు ను సిడబ్ల్యూసి మెంబెర్, ఆంధ్రప్రదేశ్ పార్స్ ఇంచార్జి గూడూరు సీతామహాలక్ష్మి అభినందనలు తెలియజేశారు. కాకాని ప్రసాదరావు నియామకం పట్ల పలువురు బహుజనులు హర్షం వ్యక్తం చేశారు.

## జి ప్లస్ త్రీ టిడ్కో ఇళ్లను బ్యాంకు అప్పు తో సంబంధం లేకుండా ప్రభుత్వమే నిర్మించి అందించాలని ధర్నా



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి ఫిబ్రవరి 28:జీ ప్లస్ 3 టిడ్కో ఇళ్లను ప్రభుత్వం వెంటనే లబ్ధిదారులకు అందించాలని, బ్యాంకు అప్పు తో సంబంధం లేకుండా ప్రభుత్వమే నిర్మించి, లబ్ధిదారులకు ఇళ్లు అందించాలని పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు అర్ సి పి రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు గుడివాడ మునిసిపల్ ఆఫీస్ నందు జి ప్లస్ త్రీ ఇల్లు లబ్ధిదారులకు వెంటనే అందించాలని కోరుతూ పట్టణ కొత్త మున్సిపల్ ఆఫీసు వద్ద ధర్నా నిర్వ హించారు ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలో పేదలందరికీ 30 లక్షల ఇళ్లు ప్రభుత్వ నిర్మించిపేదలకు అందిస్తామని, జి ప్లస్ త్రీ ఇళ్లను బ్యాంకు వడ్డీ తో సంబంధం లేకుండా మేమే కట్టిస్తాం అని హామీ ఇవ్వడం జరిగిందని ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలుచేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జి ప్లస్ త్రీ లకు ఇళ్లకు డిపాజిట్లు గత ప్రభుత్వం 3,200 వందల మందికి కి కట్టించి దని గృహాలు పూర్తయ్యాయని వాటిని ఇప్పటి వరకు లబ్ధిదారులకు అందజేయడం లేదని ఆర్ సి పి రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. కానీ వైయస్సార్ ప్రభుత్వం గృహాలను లబ్ధిదారులకు ఇవ్వకుండా తాత్సారం చేస్తోందని వెంటనే లబ్ధిదారుల అందరికీ జి ప్లస్ త్రీ లు ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జగనన్న కాలనీ లో ఇళ్లను ప్రభుత్వం నిర్మించి ఇవ్వాలని, రోడ్లు డ్రైన్లు మంచి నీరు సక్రమంగా అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు పీ రజిని వీరమ్మ ఎండి సౌకతున్నిస, బి అరుణ వెంకటేశ్వరరావు రే పాని కొండ హాఫీ జ, పీ ప్రభుదాసు గృహాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రికి పటిష్ట భద్రతా ఏర్పాట్లు : ప్రకాశంజిల్లా ఎస్పీ మలికాగర్గ్



ఒంగోలు : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా, చిన్నగంజాం పోలీస్‌స్టేషన్ పరిధిలోని, శ్రీ రామకోటేశ్వరస్వామి ఆలయం, శ్రీ బాల కోటేశ్వరస్వామి దేవాలయాలను, ప్రకాశంజిల్లా ఎస్పీ మలికాగర్గ్ స్వయంగా సందర్శించి, అక్కడ భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు. దేవాలయాల వద్ద ప్రవేశమార్గములను, క్యూలైన్లు, పార్కింగ్‌స్థలాలు మరియు ప్రభలనుంచే ప్రదేశాలను, అక్కడ భద్రత ఏర్పాట్లను ఎస్పీ పరిశీలించారు. దర్శ నానికి విచ్చేసే భక్తులకు, ప్రజలకు భద్రత, ట్రాఫిక్‌సమస్యలు కలగకుండా, తగినంతమంది సిబ్బందితో, బందోబస్తు నిర్వహించాలని, క్యూలైన్ల వద్ద తొక్కిసలాట జరగకుండా చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై ప్రత్యేకదృష్టి పెట్టాలని, దేవాదాయ, రెవిన్యూఅధికారుల సమ న్వయంతో, ఎక్కడ ఎలాంటి అవాంఛనీయసంఘటనలు చోటుచేసుకుండా, పండగకార్యక్రమాలు, ప్రశాంతవాతావరణంలో జరిగేలా, చూడాల ని పోలీసు అధికారులను ఆదేశించారు. శివరాత్రి సందర్భంగా అధికసంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా, ప్రభల ఊరేగింపుకు మరియు ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూడాలని, వాహనాలపార్కింగ్‌కు అవసరమైన ఏర్పా ట్లు చేయాలని ఆదేశించారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలోని శివాలయాలు, ఘాట్లు, తీర ప్రాంతాల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తే ఏర్పాటుచేసుకోవాలని, దొంగతనాలు జరగకుండా ముం దస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పండుగరోజున, ప్రజలు ఏదైనా అనుకోని సంఘటనల గురించి సమాచారం తెలిపేం దుకు, కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. బందోబస్తే విధులపట్ల ఏ మాత్రం అలసత్వం వహించినా, చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. ఈ సందర్భంగా శివరాత్రి పండుగ రోజు, జరుగపోయే కార్యక్రమాల గురించి, జిల్లా ఎస్పీకి దేవాలయ ఆలయకమిటీ సభ్యులు వివరించారు. అనంతరం ఆలయఅర్చకులు మరియు కమిటీ సభ్యులు జిల్లా ఎస్పీని పూలమాలలతో, శాలువాతో సత్కరించారు. తదు పరి జిల్లా ఎస్పీ చిన్నగంజాం పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి, రౌడీ షీటర్స్ వివరాలు, ఫిర్యాదుల రికార్డు, మొబైల్ ట్రాకింగ్ రిజిష్టర్, పలు రిజిస్టర్ లను క్షుణంగా పరిశీలించారు. నేరాలకు పాల్పడిన రౌడీషీటర్‌లలో మంచినడవడిక ఏర్పడేలా చర్యలు తీసుకోవాలని, సత్ప్రవర్తన కలిగిఉండక పోతే, వారిపైన చట్టపరమైన కఠినచర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎస్పీ వెంట చీరాల డిఎస్పీ. శ్రీకాంత్, డి.ఎస్.బి. డీఎస్పీ బి.మరియదాసు, ఇంకొల్లు సిఐ.సుబ్బారావు, చిన్నగంజాం ఎస్సై.నాగబాబు, ఆలయ కమిటీ సభ్యులు మరియు తదితరులు ఉన్నారు.

## డ్రైనేజీ నిర్మాణానికి మున్సిపల్ చైర్మన్ డా.దస్తగిరి శంకుస్థాపన



వినుకొండ (ప్రజాపాలన ప్రతినిధి): పట్టణంలోని 10వ వార్డ్ ఏ.బి.యమ్. కాంపౌండ్ లోని మొదటి లైన్ లో సోమవారం నూతన డ్రైనేజీ నిర్మాణానికి మున్సిపల్ చైర్మన్ డా. దస్తగిరి శంకుస్థాపన చేసారు. 5లక్షల వ్యయంతో ఈ డ్రైనేజీ నిర్మాణం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ తెలిపారు. సందర్భంగా జరిగిన కార్యక్రమానికి మున్సిపల్ వైస్ చైర్మన్,వార్డ్ కౌన్సిలర్ బేతం గాబ్రియేల్ అధ్యక్షత వహించారు. వినుకొండ శాసన సభ్యులు బొల్లా బ్రహ్మ నాయుడు ఆదేశాల మేరకు పట్టణంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి అన్నారు. ప్రత్యేకించి 10వ వార్డ్ అభివృద్ధి కోసం ఇప్పటికి 10లక్షల నిధులు కేటాయించం అన్నారు, అందులో భాగంగా క్రైస్తవ స్మశాన వాటికలో నీటి కుళాయి ఏర్పాటు చేసేందుకు 2లక్షలు,వార్డ్ లోనే లో వోల్టెజ్ సమస్యని పరిష్కరించేందుకు 3లక్షలతో విద్యుత్ ట్రాన్స్ఫర్ ఏర్పాటు చేసి లో వోల్టెజ్ సమస్య పరిష్కరించాం అన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ బేతం గాబ్రియేల్ నిస్వార్థంగా పని చేస్తూ, వార్డ్ అభివృద్ధికి కృషి చేస్తూ అభినందనీయం అని అన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్,వార్డ్ కౌన్సిలర్ బెతం గాబ్రియేల్ మాట్లాడుతూ శాసన సభ్యులు బొల్లా బ్రహ్మ నాయుడు ను ఆదర్శంగా తీసుకోని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం అన్నారు. కులమతాలకు, రాజకీయలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందేలా చూస్తున్నామన్నారు. తమ వార్డ్ అభివృద్ధికి సహకరిస్తున్న బొల్లా బ్రహ్మ నాయుడు , మున్సిపల్ చైర్మన్ డా?? దస్తగిరి ,కమిషనర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ మెంబెర్ గుండాల స్వేనం , మున్సిపల్ వైస్ చైర్మన్ రాజేష్,న్యాయవాది ఎలీషా, ఫిలిప్,చాట్ల రామయ్య, ప్రేమనాద్ ప్రకాష్ ,గొల్లపల్లి రాజు,కూచిపూడి వినోద్, పాల్గొన్నారు.

## మూడేళ్లు వరుసగా పతకాలు సాధించి జాతీయస్థాయిలో చీరాల కీర్తిపతాక



చీరాల : సాయ్ (స్పోర్ట్స్ ఆఫ్ అథారిటీ ఆఫ్ ఇండియా)వారి ఆధ్వర్యంలో, నేతాజీ సుభాష్ సౌత్రన్ సెంటర్ బెంగళూరు నందు ఆంధ్రప్రదేశ్ తరఫున ఎన్నికై, తైక్వాండో కోచ్ గా చీరాలచిరుతగా గుర్తింపు పొందిన, చీరాల వి.ఆర్.ఎస్. అండ్ వై.ఆర్.ఎన్. కాలేజీ విద్యార్థి గూడూరు విద్యార్థి శాంతి వరప్రసాద్ ట్రైనింగ్ పూర్తి చేశారు. తైక్వాండో ట్రైనింగ్ పూర్తి చేసుకుని, సర్టిఫికెట్ పొందిన శాంతి వరప్రసాద్, కళాశాల కరస్పాండెంట్ అడ్డగడవేణుగోపాల్ చేతులమీదుగా సర్టిఫికెట్ తీసుకోవడం జరిగింది. గతంలో టైక్వాండో క్రీడలో కళాశాల తరఫున ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నందు, గత మూడు సంవత్సరాల నుంచి మూడు సంవత్సరాలు వరుసగా బంగారు పతకాలు సాధించి, చీరాల కీర్తిని జాతీయస్థాయిలో ఎగురవేసి అందరి మెప్పు పొందాడు. అలాగే ఆల్ఇండియా ఇంటర్‌యూనివర్సిటీ తరఫున, వివిధ రాష్ట్రాల్లో కళాశాల తరపున పాల్గొన్నాడు. క్యాడేట్ విభాగమునందు, ఆంధ్రప్రదేశ్ తరఫున ఆడి, రజతపతకం, 32వ రాష్ట్ర తైక్వాండో పోటీల్లో బంగారు పతకం, ఇవికాక ఎన్నో వివిధస్థాయిలో ఎన్నోపతకాలు సాధించి,తానేంటో నిరూపించుకుని, తాను చదువుతున్న కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి పెట్టడమే కాకుండా, గ్రామస్తులందరూ గర్వించేలా, ప్రస్తుతం వి.ఆర్.ఎస్.అండ్ వై.ఆర్.ఎన్.కాలేజీ ఆవరణలో తైక్వాండో స్కూల్ నిర్వహిస్తూ,నిత్యం ప్రతిభ నిరూపించుకుంటూ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చూపటమే లక్ష్యంగా చేస్తున్న కృషి అభినందనీయం.

## యడ్లపాటి వెంకట్రావు మృతి, తెలుగుదేశం పార్టీకి తీరని లోటు



పర్చూరు : రాజకీయ దురంధరుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, యడ్లపాటి వెంకట్రావు మృతి పట్ల, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన మృతి తెలు గుదేశం పార్టీకి తీరని లోటన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. 101 సంవత్సరాల సంపూరజీవితం, శాసనసభ్యుడిగా, రాష్ట్ర మంత్రిగా, జడ్పీ చైర్మన్‌గా ఆచార్య ఎన్.జి.రంగా కి శిష్యుడిగా, ఈ రాష్ట్రానికి నిరుపమానమైన సేవలందించారని కొనియాడారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణి ప్రార్థించారు.

## సైన్స్ తో సమాజంలో ఎన్నో మార్పులు: మండల ఎంపీపీ షేక్ బాజీ



చందోలు (పిట్టలవానిపాలెం – ప్రజాపాలన) : సైన్స్ తో సమాజంలో ఎన్నో మార్పులు వచ్చాయని మండల ఎంపీపీ షేక్ బాజీ పేర్కొన్నారు. ప్రపంచ సైన్స్ డే దినోత్సవ వేడుకలను సోమవారం మండలంలోని చందోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రహదారుల డైరెక్టర్ షేక్ హుస్సేన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల ఎంపీపీ షేక్ బాజీ మాట్లాడుతూ నూతన వైజ్ఞానిక ఆవిష్కరణలతో మానవుడి జీవన పయనం సుఖమయంగా మారిందన్నారు. మనిషి చంద్రలోకాన్ని జయించి ఇలను ఇంద్రలోకంగా మార్చి ప్రపంచాన్ని అరచేతిలో బంధించాడని దీనికంతటికీ కారణం సైన్స్ ఒకటేనని చెప్పారు. సాంకేతిక వైజ్ఞానిక రంగంలో ప్రగతి పథాన పురోగమిస్తూ మానవుడే మహనీయుడయ్యాడరన్నారు. ఎంతో మంది శాస్త్రవేత్తల కృషి ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న విలాసావంతమైన జీవన పయనమని అయన తెలియజేశారు. అనంతరం పాఠశాలలో సైన్స్ ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు మునీర్, అల్లూరు నరసింహ స్వామి దేవాలయ చైర్మన్ శివారెడ్డి, అలకాపురం పిఎసిఎస్ అధ్యక్షులు మండే విజయ్ కుమార్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## యడ్లపాటి వెంకట్రావు మృతికి సంతాపం తెలిపిన మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట:(ప్రజా పాలన)రాజకీయ కురువృద్ధులు గౌరవనీయులు యడ్లపాటి వెంకట్రావు మృతి బాధాకరం. సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం కలిగిన వెంకట్రావు రాజకీయ జీవితం ఎంతో ఆదర్శ ప్రాయంగా సాగింది. రాష్ట్ర మంత్రిగా, జడ్పీ చైర్మన్ గా, రాజ్యసభ సభ్యునిగా పని చేసిన యడ్లపాటి...తాను చేపట్టిన పదవులకు వన్నె తెచ్చారు. యడ్లపాటి వెంకట్రావు మృతికి సంతాపం తెలియజేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ... వెంకట్రావు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. చిలకలూరిపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ తరపున పార్టీ నాయకులు, కార్యకర్తలు, వెంకట్రావుకి నివాళులు అర్పించారు.

# రగడగా మారిన కౌన్సిల్ సమావేశం

### కమిషనర్, చైర్మన్ మధ్య నెలకొన్న వివాదం

### పల్స్ పోలియో కార్యక్రమంలో ఫోటో కాల్ పాటించలేదు

### టిడిపి, వర్సెస్ వైకాపా కౌన్సిలర్లు





చిలకలూరిపేట : (ప్రజా పాలన)పట్టణంలోని మైలవరపు కొండయ్య కౌన్సిల్ హాల్ లో కౌన్సిల్ అత్యవసర సమావేశం సోమవారం మున్సిపల్ అధికారులు నిర్వహించారు.. కౌన్సిల్ సమావేశం ప్రారంభం కాగానే మృతి చెందిన మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు ఎడ్లపాడు వెంకట్రావు, పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ ఎం.శేషగిరిరావు మృతికి కౌన్సిల్ సభ్యులు నిమిషాలు మౌనం పాటించి మంత్రి గౌతమ్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి కౌన్సిల్ సభ్యులు అందరూ నివాళు లర్పించారు.అనంతరం టిడిపి కౌన్సిలర్ గంగా శ్రీనివాసరావు, శివ పార్వతి లు మాట్లాడుతూ చిలకలూరిపేటలో సచివాలయములో, పల్స్ పోలియో తదితర కార్యక్రమాలకు ప్రోటోకాల్ చంద్ర గాడు ఫోన్ చేశాడా పాటించడంలేదని ప్లకార్డులు చేతబూని తమ నిరసనను వ్యక్తం చేశారు. వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరావు ఈ విషయంపై స్పందిస్తూ తమను కూడా పిలవలేదని పల్స్ పోలియో కార్యక్రమంలో ఏ పార్టీ కౌన్సిలర్లకు సంబంధిత అధికారులు పిలవలేదని తెలియజేశారు. పట్టణంలో రానున్న వేసవికాలం దృష్ట్యా మంచి నీటి ఎద్దడి లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని టిడిపి కౌన్సిలర్ కొత్త కుమారి అధికారులను కోరారు. ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి నీటి సమస్య లేకుండా చేస్తున్నట్లు చైర్మన్ రఫాని తెలియజేశారు.అనంతరం అజెండాలోని 16 అంశాలను మున్సిపల్ కమిషనర్ రవీంద్ర చదివి కౌన్సిల్ సభ్యులకు వినిపించారు. అయితే 13 అంశమైన పీహెచ్ వర్కర్ పద్మావతి సీనియార్టీ లిస్ట ప్రకారం విద్యార్హతలను బట్టి సదరు పద్మావతి కు అటెండర్ గా ప్రమోషన్ కల్పిస్తూ 13 అంశం ను చైర్మన్ రఫాని వాయిదా వేయమని కోరారు. ఈ విషయంపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ రవీంద్ర ఆ అంశం వాయిదా వేయాల్సిన పనిలేదు అని గట్టిగా అన్నారు. ఈ అంశం మీరేమైనా నాతో చర్చించారా అని చైర్మన్ అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈ అంశంపై చర్చించవలసిన అవసరం లేదని కమిషనర్ రవీంద్ర సమాధానం ఇచ్చారు. దీంతో సభను వాయిదా వేస్తున్నట్లు చైర్మన్ ప్రకటించారు. దీంతో కొంత గందరగోళం ఏర్పడింది. వెంటనే వైసీపీ కౌన్సిలర్ మౌలాలి మాట్లాడుతూ చిలకలూరిపేట పట్టణంలో నిత్యావసర సరుకుల లో భాగమైన )వంటనూనెల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని... యుద్ధం జరుగుతుంది రష్యా ఉక్రెయిన్ లోనా... చిలకలూరిపేట లోనా అని ప్రశ్నించారు. ఈ అంశం తమ పరిధిలోది కాదని చైర్మన్ అన్నారు. ప్రజలతరఫున, ప్రజలు అడుగుతున్న ప్రశ్నలకు బాధ్యత వహించాల్సిన అవసరం ప్రజాప్రతినిధులు అయిన తమకు ఎంతో ఉందని కౌన్సిలర్ మౌలాలి అన్నారు. మొత్తం మీద గత కొద్ది నెలల్లో జరిగిన సమావేశాలకు... ఈ రోజు జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేసానికి భిన్నంగా జరిగింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అజెండాలోని 13 అంశం ఆమోదించవలసి ఉండగా ఆ అంశాన్ని వాయిదా వేయడంపై ఇటు టిడిపి అటు వైసిపి సభ్యులు మనసులోనే బాధ పడ్డారు. చైర్మన్ ,కమిషనర్ వివాదాలు ఇప్పటికి... మున్సిపల్ కమిషనర్ ట్రాన్స్ఫర్ తో కౌన్సిల్ సమావేశం లోనే కమిషనర్ రవీంద్ర ఒక పారిశుధ్య కార్మికుని ప్రమోషన్ విషయంలో తన గళం వినిపించారు. ఈ విషయంపై పలువురు అధికారులు ప్రశంసలు ఉన్నప్పటికీ వాయిదా పడడంతో పలువురు కొల్లగొడుతున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, వైసీపీ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## నేషనల్ సైన్స్ డే సందర్భంగా పిల్లలు చేసిన ప్రాజెక్ట్ ను సందర్శించిన రుడా చైర్ పర్సన్



రాజమహేంద్రవరం. : ప్రజాపాలన ప్రతినిధి: స్థానిక రాజమండ్రి ఎస్. కె. వి. టి. స్కూల్ లో పిల్లలు చేసిన ప్రాజెక్ట్ ను సందర్శించిన రుడా చైర్ పర్సన్ శ్రీమతి మేడపాటి షర్మిళ రెడ్డి. రుడా చైర్పర్సన్ షర్మిల రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి నాడు నేడు ద్వారా చదువులకి ఇచ్చిన ప్రాధాన్యతే ఈ స్కూల్ పిల్లలు చేసిన ప్రాజెక్టులే నిదర్శనం స్కూల్ పిల్లలు చాలా అద్భుతంగా వాళ్ళ ప్రతిభను కనబరిచారు సైన్స్ డయాగ్రమ్స్ రంగురంగుల ముగ్గులతో ఎక్స్పరిమెంట్స్ ప్రాక్టికల్ గా ఎగ్జిబిట్ చేయడం జరిగింది. అందులో కొన్ని చాలా ఆకర్షణీయంగా ఉన్న ఎక్స్పరిమెంట్స్ సోలార్ సిస్టం,సోలార్ పవర్, స్మార్ట్ సిటీ, వాల్కనో స్, ఎన్నో రకాలు వినూత్నమైన ప్రాజెక్ట్స్ తయారుచేసి వాళ్ల ప్రతిభను కనబరిచారు అబ్దుల్ కలాం కలలు కనండి కలలు నిజం చేసుకోండి అని చెప్పడం జరిగింది ఈ ప్రాజెక్టు ద్వారా మీరు సొంతంగా మీరు మీ భవిష్యత్ ప్రణాళిక నిజం చేసుకునే విధంగా కృషి చేయాలని కోరుకుంటూ మీరు రాబోయే కాలానికి గొప్ప గొప్ప సైంటిస్టు, ఇంజనీర్లు, డాక్టర్లు, అన్ని రకాలుగా మీరు బాగా చదువుకొని సెటిల్ అవ్వాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను, ఈ కార్యక్రమంలో డీఈవో దిలీప్ స్కూల్ ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం ఉపాధ్యాయులు పేరెంట్స్ కమిటీ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కాటన్ గోదావరి జిల్లాగా నామకరణం చెయ్యాలి



రాజమహేంద్రవరం రూరల్ : ప్రజాపాలన ప్రతినిధి: నూతనంగా ఏర్పాటు చేయనున్న రాజమహేంద్రవరం పార్లమెంట్ జిల్లాకు కాటన్ గోదావరి జిల్లాగా నామకరణం చెయ్యాలని కోరుతూ గ్రీవెన్ సెల్ లో రాజమండ్రి రూరల్ తహశీల్దార్ రియాజ్ హుస్సేన్ కు కాటన్ గోదావరి జిల్లా సాధన సమితి సభ్యులు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో యువ కాపునాడు రాష్ట్ర అధ్యక్షుడు, మంజీరా సేవా సమితి అధ్యక్షుడు ముద్దాల అను, సామాజిక వేత్త అద్దంకి రాజా యోనా పాల్గొన్నారు.

## ఏర్పాట్లను స్వయంగా పరిశీలిస్తూ... భక్తులతో మమేకమౌతూ..

**తిరునాళ్ళ ఏర్పాటు పరిశీలించిన శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి**

నరసరావుపేట.ప్రజాపాలన :సామాన్య భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించడమే లక్ష్యం అని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి అన్నారు. మహా శివరాత్రి సందర్భంగా జరుగనున్న కోటప్పకొండ తిరునాళ్ళ నేపథ్యంలో భక్తుల తాకిడి భారీగా పెరిగింది. భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు, క్యూ లైన్లను శాసనసభ్యులు డా గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి స్వయంగా పర్యవేక్షించారు. భక్తులతో మాట్లాడుతూ.. సౌకర్యాల పై ఆరా తీశారు. కొన్ని ప్రాంతాల్లో క్యూ లైన్ అడ్జస్ట్మెంట్, భారీకేడింగ్ పై సూచనలు ఇచ్చారు. అనంతరం స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వీఐపీలు వచ్చినప్పుడు సామాన్య భక్తులకు ఇబ్బంది లేకుండా ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశామన్నారు. సామాన్య భక్తులకే ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే గోపిరెడ్డి తెలిపారు. వచ్చిన ప్రతి భక్తుడు ప్రశాంతంగా స్వామి వారిని దర్శనం చేసుకొని ఇంటికి క్షేమంగా తిరిగి వెళ్లేలా ఎర్పాటు చేసినట్లు తెలిపారు. 2000 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నామన్నరు. క్యూలైన్లలలో భక్తుల కోసం మజ్జిగ, మంచినీరు ప్యాకెట్లు, మంచి నీటి బాటిళ్లు.. చిన్న పిల్లల కోసం పాలు, బిస్కట్లు సిద్ధం చేశామన్నారు. 15 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున.. అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రతి ఒక్కరు సమన్వయంతో పని చేసి పండుగను విజయవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ట్రాఫిక్ లేకుండా ఉంటేనే సగం పండుగ విజయవంతం అయినట్లే అని అన్నారు.





## న్యూ విలియం హౌస్ ప్రాధమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా టైలర్ డే వేడుకలు

**ముఖ్య అతిధిలుగా ఎం.పి మార్గాని భరత్ రామ్ , రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్**



రాజమహేంద్రవరం రూరల్: ప్రజాపాలన ప్రతినిధి: రాజమండ్రి రూరల్ మండలం శాటిలైట్ సిటీ గ్రామం నందు న్యూ విలియం హౌస్ ప్రాధమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా టైలర్ డే వేడుకలు జరిగాయి.ఈ టైలర్స్ డే వేడుకలకు ముఖ్య అతిధిలుగా రాజమహేంద్రవరం పార్లిమెంట్ సభ్యులు శ్రీ మార్గాని భరత్ రామ్ మరియు రాజమండ్రి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ హాజరయ్యారు. ముందుగా టైలర్స్ సోదరీ సోదరీమణులతో కలిసి కుట్టుమిషన్ సృష్టికర్త విలియం హౌస్ చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో న్యూ విలియం హౌస్ ప్రాధమిక సహకార సంఘం వారు ఎంపీ శ్రీ మార్గాని భరత్ రామ్ కి వారి యొక్క సమస్యలను వినతిపత్రం రూపంలో అందించారు. ఎంపీ స్పందిస్తూ రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వం యొక్క పథకాలను పరిశీలించి కేంద్ర టెక్స్టటైల్స్ %ఽ% హ్యాండ్లూమ్స్ శాఖ వారి దృష్టికి తీసుకువెళ్లి టైలర్స్ సోదరులకు ఉన్న వనరులు మరియు అవకాశాలను అందిస్తామన్నారు.అనంతరం రాజమండ్రి రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్ మాట్లాడుతూ టైలర్స్ సోదరులు తమ జీవితాల్లో దర్జా లేకపోయినా యావత్తు మానవాళి దర్జా కోసం నిరంతరం పాటుపడే అసంఘటిత కార్మిక వర్గం దర్జీ సోదరులని, నిరంతరం కష్టపడే దర్జీలను గత ప్రభుత్వం విస్మరించిన కనీస పెట్టుబడి నిమిత్తం కూడా పెట్టుబడి పెట్టలేక ఎన్నో కష్టాలు పడుతున్న దర్జీలు జగన్ పాదయాత్ర లో తమ బాధలు వెళ్లబుచ్చుకున్నారని,మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే పెట్టుబడి నిమిత్తం జగనన్న చేదోడు పథకం ద్వారా పెట్టుబడి నిమిత్తం 10,000 ఆర్ధిక సహాయం అందజేస్తూ టైలర్స్ సోదరులకు లబ్ధి చేకూర్చడం జరిగిందని తెలియచేస్తూ టైలర్స్ కు టైలర్స్ డే శుభాకాంక్షలు తెలియజేసి, టైలర్స్ చేంజ్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యూ విలియం హౌస్ ప్రాధమిక సహకార సంఘం గౌ" అధ్యక్షులు బత్తిన అప్పారావు, ప్రెసిడెంట్ జె. శ్రీనివాస్, సెక్రెటరీ వి. సీతారాం,టి. దుర్గ ప్రసాద్, ఎమ్. వి రమణ , దర్జీ సోదరులు మరియు శాటిలైట్ సిటీ వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

## ఇండియన్ ఆర్మీ ఉద్యోగ విరమణ సభ



బాపట్ల ప్రజాపాలన ప్రతినిధి :ఇండియన్ ఆర్మీ నుండి ఉద్యోగ విరమణ పొందిన కోకీ అంకిరెడ్డి ఉద్యోగ విరమణ సభ బాపట్ల పట్టణం దారివాడ కొత్త పాలెంలో 27 ఫిబ్రవరి 2022 రాత్రి 8 గంటలకు ఘనంగా జరిగింది . బాపట్ల నియోజకవర్గ మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అధ్యక్షత వహించిన మాజీ సైనికునీ ఉద్యోగ విరమణ మహోత్సవ సభకు ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ఉపసభాతి కోన రఘుపతి విచ్చేసి కొకి అంకిరెడ్డి దంపతులు ను మరియు వారి సోదరుడు మాజీ సైనికుడు ధర్మా రెడ్డి ని సన్మానించి తన ఆశీస్సులు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా మాజీ సైనికుల ఆధ్వర్యంలో బాపట్ల పట్టణంలో భారీ ద్విచక్ర వాహన ర్యాలీ తో ఉపసభాపతి కోన రఘుపతి ని సభాప్రాంగణం వర్దకు తీసుకొని వెళ్లగా, దేశం కోసం తమ ప్రాణాలు సైతం లెక్క చేయకుండా పోరాడిన సైనికులకు ఎప్పుడు అండగా ఉంటామని కోన రఘుపతి భరోసా ఇచ్చారు. అంతే కాకుండా కొత్తగా ఏర్పడిన బాపట్ల జిల్లా అభివద్ధి లో కూడా మాజీ సైనికులు కీలక పాత్ర పోషించాలి అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు మరియు ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు, సెక్రటరీ తోట దుర్గారావు, ఉపాధ్యక్షులు హృదయరజు, జాయింట్ సెక్రటరీ ఆసోధి రామకృష్ణ రెడ్డి, ట్రెజెరర్ పువ్వాడ యల్లమంద, ప్రకాశం జిల్లా డీపీవో శ్రీనివాస రెడ్డి, బాపట్ల మండల వైసీపీ అధ్యక్షులు కో కి రాఘవ రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు చేజర్ల నారాయణ రెడ్డి, కర్లపాలెం జెడ్పీటీసీ పీట్ల వేణుగోపాల్ రెడ్డి, పెదపులుగు వారి పాలెం ఎంపీటీసీ పులుగు సుబ్బారెడ్డి, కో కి ధర్మా రెడ్డి, మాజీ సైనికులు, వైసీపీ నాయకులు, కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు .

## ప్రభుత్వ పాఠశాలల్లో నాడు నేడు కార్యక్రమంలో భాగంగా పనితీరును పరిశీలిస్తున్న కోనా రఘుపతి







బాపట్ల ప్రజాపాలన ప్రతినిధి : బాపట్ల...ప్రభుత్వ పాఠశాల లల్లో నాడు నేడు కార్యక్రమంలో భాగంగా పనితీరును పరిశీలిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి. గత ప్రభుత్వ హయాంలో ఆగిపోయిన పనులన్నిటినీ పూర్తి చేసి విద్యార్థినీ విద్యార్థుల సౌకర్యం ను గురించి మరింత జాగ్రత్తగా పనులు వేగవంతం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి పేర్కొన్నారు....


PAY BACK TO SOCIETY
SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111

Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 01, మార్చి 2022

## బీసీల అభివృద్ధి దేశాభివృద్ధి కాదా?

దేశ జనాభాలో 56 శాతంగా ఉన్న బీసీలు అభివృద్ధి చెందితే దేశం సగానికిపైగా అభివృద్ధి చెందినట్లే. కానీ వారి అభ్యున్నతి నిర్లక్ష్యానికి గురైంది. బీసీల సర్వతోముఖాభివృద్ధికి మండల్ కమిషన్ 40 సిఫార్సులు చేసింది. కానీ అందులో కేవలం రెండు మూడు సిఫార్సులు మాత్రమే ఇప్పటివరకు అమలుకు నోచుకున్నాయి. విద్య, ఉద్యోగాలలో 27 శాతం రిజర్వేషన్లు మాత్రమే అమలు చేశారు. జాతీయ బీసీ కార్పోరేషన్ ఏర్పాటు చేశారు. మిగతా సిఫార్సులు అమలుచేసినప్పుడు మాత్రమే బీసీల అభివృద్ధి సాధ్యమవుతుంది. ఈ సంగతిని బాగా గుర్తించిన ఏపీ ప్రభుత్వం బీసీల అభివృద్ధికి రాజీలేని చర్యలు తీసుకుంటున్నది. 56 బీసీ కులాల కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం, ప్రభుత్వ నామినేటెడ్ పోస్టుల్లో వారి వాటా వారికి ఇవ్వడం వంటి ఎన్నో చర్యలు చేపట్టింది. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన 39 లక్షల 45 వేల కోట్ల రూపాయల బడ్జెట్‌లో బీసీలకు బిచ్చమేసినట్లు 1400 కోట్లు కేటాయించి దేశం లోని 56 శాతం జనాభాగల బీసీలను అవమాన పర్చారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు కూడా ఈ దఫా 20 శాతం వరకు నిధుల కేటాయింపు తగ్గించి సామజిక న్యాయానికి తూట్లు పొడిచింది కేంద్ర ప్రభుత్వం. ప్రస్తుతం కేటాయించిన ఈ 1,400 కోట్ల రూపాయలు 29 రాష్ట్రాలు, 7 కేంద్ర పాలిత ప్రాంతాలకు పంచితే ప్రతి రాష్ట్రానికి రూ. 40 కోట్లు కూడా రావు. ఈ నిధులతో దేశంలో 70 కోట్ల మంది బీసీలకు పంచడానికి బిస్కెట్లు కూడా రావు. గతంలో పాలించిన ప్రభుత్వాలు బీసీలను పూర్తిగా నిర్లక్ష్యం చేశాయి. బీసీ వర్గానికి చెందిన మోదీ ప్రధానమంత్రిగా ఉన్న బీజేపీ ప్రభుత్వమైనా బీసీల విద్యా, ఉద్యోగ, ఆర్థికాభివృద్ధికి చర్యలు తీసుకుంటుందని ఆశించాం. కానీ గతం కంటే పరిస్థితులు మరింత అన్యాయంగా తయారవుతున్నాయి. ఇంకొక వైపు బీసీ సంక్షేమానికి ప్రతి రాష్ట్రం 5 వేల నుంచి 20 వేల కోట్ల రూపా యల వరకు బడ్జెట్ కేటాయిస్తుంటే... కేంద్ర ప్రభుత్వం ప్రతి రాష్ట్రా నికి 40 కోట్లు మాత్రమే కేటాయించడం సిగ్గుచేటు. రాజ్యాంగబద్ధంగా నియమించిన మండల్ కమిషన్ బీసీల సర్వ తోముఖాభివృద్ధికి 40 సిఫార్సులు చేయగా కేవలం రెండు మూడు సిఫార్సులను మాత్రమే పట్టించుకున్నారు. విద్య, ఉద్యోగాలలో 27 శాతం రిజర్వేషన్లు మాత్రమే అమలు చేశారు. జాతీయ బీసీ కార్పొ రేషన్ ఏర్పాటు చేశారు. ఆర్థికపరమైన సిఫార్సులు దాదాపు 14 ఉంటే ఇంత వరకు ఒక్క సిఫార్సు కూడా అమలు చేయలేదు. ఒక్క స్కీమ్ అమలుకు కూడా బడ్జెట్ కేటాయించడం లేదు. మండల్ కమిషన్ బీసీ విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు, ఫీజుల మంజూరు, ప్రత్యేక హాస్టళ్లు, గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసింది. మండల్ కమిషన్ ప్రకారం 27 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం ప్రారంభించి 29 సంవత్సరాలు గడుస్తున్నా ఆర్థికపరమైన స్కాలర్ షిప్‌ల వంటి స్కీముల అమలుకు బడ్జెట్ కేటాయించకుండా బీసీలకు అన్యాయం చేస్తోంది కేంద్రం. కేంద్ర ప్రభుత్వం వసూలు చేసే జీఎస్టీ పన్నులు, ఆదాయ పన్నులు, ఇతర పన్నుల రూపంగా కేంద్ర బడ్జెట్‌కు బీసీలు 50 శాతంకు పైగా పన్నులు చెల్లిస్తున్నారు. కేంద్ర బడ్జెట్ ఆదాయంలో సింహ భాగం బీసీలదే. కానీ బడ్జెట్‌లో బీసీలకు ఒక శాతం కూడా కేటాయించకుండా అన్యాయం చేస్తున్నారు. అత్యంత వెనుకబడిన కులాలు, సంచారజాతులను ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో అభివృద్ధి చేయవలసిన రాజ్యాంగ బాధ్య తను కేంద్ర ప్రభుత్వం విస్మరిస్తోంది. ప్రపంచీకరణ, సరళీకృత ఆర్థిక విధానాలు, ప్రైవేటీకరణల వంటివాటివల్ల సమస్త కులవృత్తులు యాంత్రీకరణకు గురయ్యాయి. దీంతో జీవనాధారమైన కుల వృత్తులు కార్పొరేట్ సంస్థల పరమవ్వడంతో ఆయా వృత్తులవారు బజారున బడ్డారు. శ్రమ విభజన వల్ల ఏర్పడిన కులవృత్తుల మూలంగా... కొన్ని వేల సంవత్సరాలుగా కుల వృత్తులు చేస్తూ విద్యా, విజ్ఞానానికి దూరంగా నెట్టివేయబడ్డారు అధిక శాతంగా ఉన్న బీసీలు. గిట్టుబాటుకాని కులవృత్తుల మూలంగా మెజార్టీ ప్రజలు ఆర్థి కంగా చితికిపోయారు. దీనికి తోడు యాంత్రీకరణ, కార్పొరేటీకరణ, పారిశ్రామికీకరణతో కులవృత్తులు, చేతి వృత్తులు దెబ్బతిన్నాయి. ఈ కులాలకు ఆకలిచావులు శరణ్యమైనాయి. సామాజికరంగంలో, ఆర్థిక రంగంలో వివక్షతలు, అసమానతలు తొలగాలంటే ఆర్థికంగా చితికి పోయిన ఈ చేతివృత్తులు, కులవృత్తుల వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించడానికి సబ్సిడీ రుణాలు ఇవ్వడం ప్రజాస్వామ్య ప్రభుత్వాల బాధ్యత. స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు గడిచినా ఈ కులాల అభివృద్ధికి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో చర్యలు తీసు కోలేదు. బడ్జెట్ కేటాయించలేదు. బడ్జెట్ కేటాయింపులతోనే సమాజం లోని ఆర్థిక అసమానతలు తగ్గి సమసమాజం ఏర్పడుతుంది. కేంద్ర ప్రభుత్వం బీసీల సంక్షేమాన్ని చూడటానికి ఇంత వరకు ఒక ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయలేదు. బీసీ జనాభా లెక్కలు తీయడానికి అంగీకరించడం లేదు. కేంద్రంలో 74 మంత్రిత్వ శాఖలు ఉన్నాయి. ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలు, మహిళలు వంటి వారి అభివృద్ధికి ప్రత్యేక మంత్రిత్వ శాఖలు ఉన్నాయి. కాని 56 శాతం జనాభా గల బీసీల అభివృద్ధికి ప్రత్యేకించిన శాఖ లేకపోవడం అన్యాయం కాదా? జనాభా ప్రకారం రిజర్వేషన్ లభించడం లేదు. బడ్జెట్ లేదు... మరి బీసీలను ఎలా అభివృద్ధి చేస్తారు? పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి, రాజ్యాంగాన్ని సవరించి చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలనీబీ బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలనీ, ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలనీ గత 30 ఏళ్లుగా బీసీ సంఘాలు పోరాడుతున్నా కేంద్రం అంగీకరించడం లేదు. పంచాయతీరాజ్ సంస్థల్లో జనాభా నిష్పత్తి ప్రకారం బీసీ రిజర్వేషన్లను 50 శాతంకు పెంచి... ఈ రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత కల్పించాలనీ ఉద్యమాలు చేస్తుంటే ఉలుకుపలుకు లేదు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ మాదిరిగా... బీసీలకూ సామాజిక రక్షణ, భద్రత కల్పించడానికి బీసీ యాక్ట్‌ను తీసుకువచ్చి ఈ కులాలకు రక్షణ కల్పించి ఆత్మవిశ్వాసం పెంచవలిసిన అవసరం ఉంది. 95 శాతం ఉద్యోగావకాశాలు గల ప్రైవేటు రంగంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలనీ, సుప్రీంకోర్టు హైకోర్టు జడ్జీల నియామకాలలో కూడా ఈ వర్గాల వారికి రిజర్వేషన్లు అమలు చేయాలనీ దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు పోరాడుతున్నా... ఉలుకూపలుకూ లేదు. బీసీ, విద్యా, ఉపాధి, శిక్షణ, స్వయం ఉపాధి పథకాలకు కేంద్ర బడ్జెట్ తగు మేరకు కేటాయించడం లేదు. అలాగే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి ఈ కులాలను ఆదుకోవాలని బీసీ లోకమంతా కోడై కూస్తున్నా కేంద్రం పట్టించుకోవడం లేదు. దేశంలోని 70 కోట్ల మంది బీసీలను అభివృద్ధి చేయకుండా భారత్ అగ్రదేశంగా తయారవుతుందా?

# కథగా కల్పనగా కుదించిన స్త్రీత్వం



చాలా కాలం క్రితం మహాశ్వేతాదేవి రచనలు చదువుతున్నప్పుడు 'గాయత్రి చక్రవర్తి స్పివాక్' పేరు తొలిసారిగా విన్నాను. ఆ సమయంలో ఆవిడను మహాశ్వేతాదేవి రచనల అనువాదకురాలిగా మాత్రమే చూశాను. కొన్నేళ్ళ తరువాత డెరిడ్డా వ్యాసాలు చదువుతున్నప్పుడు ఈ పేరెక్కడో విన్నట్లుందే అనుకున్నాను. పురుషాధిక్య జాడ్యాలకు మినహాయింపుకాని సాహితీ ప్రపంచంలో సుసాన్ సొంటాగ్ లాగే గాయత్రి కూడా 'పబ్లిసిటీ తక్కువ క్రిటిక్' అని వివరాల్లోకి వెళ్తే అర్థ మైంది. భారతీయురాలైన ఆమె పేరు ఇండియాలో తక్కువ వినడం ఒకింత ఆశ్చ ర్యానికి గురిచేసింది. స్త్రీ వాదమనగానే తమ అస్తిత్వాన్ని ఎవరో గుర్తించాలనో, లేదా తమ హక్కుల్ని ఎవరిని నుంచో రాబట్టుకోవాలనో అనుకునే సగటు స్త్రీవాదుల మధ్య సుసాన్ సోంటాగ్, గాయత్రి చక్రవర్తి స్పివాక్ వంటి సాధికారత కలిగిన విమ ర్శకులు బహు అరుదు. వీరి విమర్శ లక్ష్యం కేవలం స్త్రీవాదానికి మాత్రమే పరిమితమవ్వకుండా సాహిత్యంలో పురుషాధిక్య మూలాల్ని పెకలించే దిశగా సాగింది. స్పివాక్ రాసిన వ్యాసాల్లో 'Can the Subaltern Speak' పేరిట రాసిన వ్యాసాన్ని 'పోస్ట్ కలోనియల్ స్టడీస్'లో మిక్కిలి ప్రాధాన్యత కలిగిన వ్యాసంగా పరిగణిస్తారు. మేధావి వర్గాల్లో అంతర్గతంగా ఉండే నిరంకుశత్వాన్ని విమర్శిస్తూ రాసిన ఈ వ్యాసాన్ని నిజానికి 'బడుగుజీవి మాట్లాడగలడా?' అనేకంటే, 'బడుగుజీవి గళం వినబడుతుందా?' అన్న కోణంలోనే రాశారు. థర్డ్ వరల్డ్ గళం వినపడకుండా నిరోధించే అంశాలు అనేకం ఉన్నప్పటికీ, సమాజంలో కీలక స్థానాల్లో ఉన్న విద్యావేత్తలూ, మతాధికారులూ, ఇతర ఉన్నత వర్గాలతో కూడిన శక్తివంతమైన సామజిక వర్గాలను అన్నిటికంటే ముఖ్యమైన కారణంగా చూపిస్తారు స్పివాక్. ముఖ్యంగా పాశ్చాత్య పండితులు 'థర్డ్ వరల్డ్'ని నిర్వచించిన విధానమే లోపభూ యిష్టమైనదని స్పివాక్ అభిప్రాయపడతారు. ఈ క్రమంలో స్పివాక్ వాదనలన్నీ భౌతికమైన హింసకంటే ఆలోచన, భాష, రాత రూపంలో జరిగే Epistemic violence మరింత ఎక్కువ ప్రమాదకరమన్న దిశగా సాగుతాయి. ఉదా హరణకు చరిత్ర నుండి బడుగుజీవుల కథల్ని ఆనవాళ్ళు లేకుండా తుడిచి వెయ్యడం ఈ రకమైన హింస క్రిందకి వస్తుంది. స్త్రీవాదాన్ని కూడా ఇదే వెలుగులో చూపిస్తూ, స్త్రీ గళం అణచివేతకు గురి కావడానికి అటు పితృస్వామ్యంతో బాటు, ఇటు వలసవాదం కూడా ఒక కారణమంటారు. స్పివాక్ రచనల్లో సింహభాగం మేధావి వర్గాల ఆధిపత్యం కారణంగా సాంఘిక, సాంస్కృతిక, రాజకీయ, సాహితీ రంగాల్లో జరిగే అణచివేతపైనే దృష్టి సారిస్తాయి. బెంగాలీ రచయిత్రి మహాశ్వేతాదేవి కథ 'ద్రౌపది'ని స్పివాక్ ఆంగ్లంలోకి అనువదించడానికి కారణం కూడా అది తాను ప్రతిపాదించిన 'ఎపిస్టమిక్ వయొలెన్స్'ను ప్రతిబింబించే కథ కావడమేనంటారామె. ఆ కథలో– ఒక సైనికాధికారి సేనా నాయక్ ద్రౌపది అనే గిరిజన స్త్రీని బంధించి ఆమెను న్యాయ విచారణచేసే క్రమంలో దారుణ హింసకు గురిచేసి పలువురు ఆమెపై అత్యాచారం చెయ్యడానికి పరోక్షంగా కారణమవుతాడు. ఈ కథను తాను అనువదించడానికి 'ద్రౌపది' ఎంత కారణమో అందులో ప్రతినాయకుడు సేనానాయక్' పాత్ర కూడా అంతే కారణమంటారు స్పివాక్. ఆ కథలో సేనా నాయక్ పాత్ర 'ఫస్ట్ వరల్డ్ స్కాలర్' ప్రతినిధిగా 'థర్డ్ వరల్డ్'కి చెందిన ద్రౌపదిని వెతుక్కుంటూ వెడుతుంది. ధర్మాధర్మాల విచక్షణా, సహానుభూతీ ఉన్నప్పటికీ చివరకి సేనానాయక్ తన వృత్తిలో భాగంగా ఫాసిస్టు భావజాలానికి కొమ్ము కాయక తప్పదు. డాంటే మొదలు ఈట్స్ వరకూ సాహిత్యంలో స్త్రీ పాత్రపై దృష్టి సారిస్తూ స్పివాక్ రాసిన 'ఇన్ అదర్ వరల్డ్స్' అనే పుస్తకంలో ఆమె చేసిన కొన్ని విశ్లేషణలు స్త్రీవాదంపై ఆమె భావాలకు దర్పణం పడతాయి. కవితా వస్తువుగా స్త్రీని ఉపయో గించుకోవడంలో డాంటే, ఈట్స్ వంటి వారు అవలంబించిన ద్వంద్వ విలువల్నీ, పురుషాధిక్య భావజాలాన్నీ వారి రచనల్లోని ఒక్కో వాక్యాన్నీ '%ఎవఏశీఅర్‌తీబష్%' చేస్తూ ఆమె విశ్లేషించిన తీరు చదువుతున్నప్పుడు ఉత్తమ సాహిత్యంగా పరిగణింపబడే సాహిత్యంలో స్త్రీ పాత్ర ఎంత? అనే ప్రశ్న జనించకపోదు. ఈ కవులందరూ సాహిత్యంలో స్త్రీ పాత్రను ఒక జీవం ఉన్న మనిషిగా కాకుండా ఒక ఇమేజ్‌కి మాత్రమే పరిమితం చేయడంపై స్పివాక్ వ్యాఖ్యానిస్తారు. 1977లో జరిగిన వోక్స్ స్త్రీవాద సదస్సులో డాంటే La Vita Nuova మీద రాయబడిన పేపర్ ఒకటి చర్చకు పెట్టినప్పుడు ఆ పేపరు ప్రెజెంటేషన్ పూర్తయిన వెంటనే సభలో ఒక స్త్రీ లేచి "స్త్రీకి ఏ మాత్రం విలువ ఆపాదించని ఈ రచనను స్త్రీలు ఏ విధంగా ప్రశంసించాలి?" అని అడిగారట. దానికి అదే సభలో మరో స్త్రీ లేచి డెరిడ్డా డీకన్‌స్ట్రక్టివ్ సూత్రాన్ని గుర్తు చేస్తూ ఆ రచనకి రచయిత, అంటే ఇక్కడ డాంటే, ఎంత మాత్రం బాధ్యుడు కాదని అన్నారట. డెరిడ్డా సూత్రం ప్రకారం వచనానికి తనను తానే నిరంతరం పునఃనిర్మించుకునే గుణం ఉంటుంది, ఈ కారణంగా స్వయానా రచయిత కూడా ఆ రచనకు బాధ్యుడు కాడు. డాంటే–బీట్రిస్‌ల ప్రేమకథలో డాంటే విపరీతమైన సెల్ఫ్ ఇండల్జెన్స్‌తో బీట్రిస్ పాత్రను ఒక ఇమేజ్‌గా మాత్రమే పరిమితం చెయ్యడం చూస్తాం. డాంటే ఆమెకు హృదయంలో గుడి కట్టి దేవతలా ఆరాధిస్తారు. కానీ నిజానికి ఆమె జీవితాంతం డాంటే ప్రేమను గురించిన స్పృహ లేకుండానే జీవించి పాతికేళ్ళ వయసులో అకస్మాత్తుగా మరణిస్తుంది. ఈ కథలో బీట్రిస్ ఉనికిని పూర్తిగా తన ఆలోచనలకే పరిమితం చేస్తారు డాంటే. వాస్తవానికి ఆమెకు ఒక రూపం ఇవ్వకపోయినా తన ప్రతీ చర్యకూ బీట్రిస్‌ని (ఆమె ఇమేజ్‌ని) కారణభూతంగా చూపించే ప్రయత్నం చేస్తారు. తన కల్పనలో తన కర్మలకు ఆమెను బాధ్యురాలిని చేసి తాను మాత్రం ఎటువంటి బాధ్యతా తీసుకోరు. "బీట్రిస్ కారణంగా నేను అలా వ్యవహరించవలసి వచ్చింది" అని డాంటే అనడంలో నిజానికి బీట్రిస్ పాత్ర ఏమీ ఉండదు. డాంటే రచనలో చర్యా/ ప్రతిచర్యా/ ఉనికీ ఇవేమీ లేని బీట్రిస్ కేవలం 'డాంటే యొక్క ఏజెంట్'గా మిగిలిపోతుంది. మరోవిధంగా చూస్తే ఆమె అతడి 'నాన్ ఏజెంట్': ఆ కారణంగా ఒక ఆబ్జెక్ట్ (బీట్రిస్) స్థానంలో ఉంటూ సబ్జెక్టు (డాంటే) చర్యను ఆమె నియంత్రిస్తుంది. డాంటే తన ఆధిపత్యపు ఉద్దేశ్యాన్ని ఎప్పటికప్పుడు పునఃనిర్మించుకోవడానికి ఆమె ఒక ప్రేరణగా నిలుస్తూ, అతడి నార్సిసిజాన్నీ, మసకిజాన్నీ కప్పెట్టే తెరచాటుగా మారుతుంది. మరికాస్త ముందుకెళ్ళి డాంటే కవిగా తన సృజనాత్మకతనీ, నైపుణ్యాన్ని ఇంకాస్త బిగ్గరగా చాటే పనిలోపడతారు. బీట్రిస్‌ని జీవంలేని ఇమేజ్‌గా మిగిల్చి 'ప్రేమ'ని మాత్రం కవితా సంప్రదాయంలో ఒక జీవం ఉన్న ప్రాణిగా చూపించే యత్నం చేస్తారు. ఆయన రచనలో ప్రేమ గురించిన చేసిన వర్ణనలు ప్రేమ ఒక సజీవమైన వ్యక్తేమో అన్న భ్రమను కలిగిస్తాయి. ఈ ప్రయత్నాన్ని సమర్థించుకునే దిశగా, వర్జిల్, లుకన్, హోరేస్, ఒవిడ్ వంటి వారి ప్రస్తావన తెచ్చి ప్రేమను 'పొయెటిక్ లైసెన్స్' అనే కాలిడోస్కోప్‌లో నుంచి సజీవమైన వ్యక్తిగా చూడొచ్చని నమ్మబలుకుతారు. డాంటే, ఈట్స్ వంటి కవులు స్త్రీని కవితావస్తువుగా చేసుకునే క్రమంలో ఆమెకు తమ సృజనాత్మకతతో ఒక ఆదర్శరూపమిచ్చే ప్రయత్నం చేశారు. స్త్రీ ప్రమేయం ఎంతమాత్రం లేకుండా కాల్పనిక వస్తువుగా ఆమెకు ఆపాదించిన రూపాన్ని మళ్ళీ వారే ఛిద్రం చేస్తారు, ఆ విధంగా ఆమెను 'న స్త్రీ స్వాతంత్ర్యమర్హతి' అన్న తీరులో ఆమె ఉనికిని సమూలంగా హరించే ప్రయత్నం చేస్తారు. నిజానికి ఇదంతా పాఠకుల దృష్టికి రాకుండా ఒక రహస్యంలా, వారి శిల్పంలో అంతర్గతంగా ఉంటూ, వారి పంక్తుల్ని ఒకదానితోనొకటి దగ్గరగా కలిపి ఉంచే చర్యలా జరుగుతూ ఉంటుంది. "స్వయం సిద్ధమైన ఉనికిలేని కాల్పనిక వస్తువుగా స్త్రీ ఇమేజిని కుదించేశాక ఇక రచనలో ఎటువంటి ద్వంద్వానికీ చోటివ్వని కవి శిల్పం అతడి కావ్య సాధనలో ఏ రకమైన సంపూర్ణత్వాన్ని సాధిస్తుంది?" అని సూటిగా ప్రశ్నిస్తారు స్పివాక్. ఈ కారణంగా కేవలం వచనాన్ని మాత్రమే సాధనంగా చేసుకుని ఏకపక్షంగా చేసే ఈ రచనలు ఏ విధమైన వైరుధ్యానికీ ఆస్కారం లేకుండా చేసే అవకాశం ఉందంటారు స్పివాక్. ఇదే విశ్లేషణను ప్రముఖ ఫ్రెంచ్ సైకో అనలిస్టు జాక్ లకాన్ పరిభాషలో చెప్పా లంటే– కవులూ, రచయితలూ కేవలం ఇమేజ్‌ని ఆధారంగా చేసుకుని సృష్టించే ఈ తరహా సంబంధాలూ, ఊహలూ, ఫాంటసీలూ సాధారణ దృష్టికీ గమనింపుకీ ఎంత మాత్రం అందేవి కాదు. అందువల్ల భాషా సౌందర్యాల మాటునచేర్చి భావగర్భంగా సమాజంలోకి ప్రవేశపెట్టే ఇటువంటి భావజాలాల్ని నమ్మి పాఠకులు ఆ కాల్పని కతను వాస్తవమని భ్రమపడే అవకాశం ఉంది. అక్కడితో ఆగకుండా అదంతా సహజమనీ, వాస్తవమనీ అంగీకరించే ప్రమాదం కూడా ఉంది.

# సైన్స్ డే సైతం అమృతమయం!

సీవీ రామన్ 1888 జనవరి 7న జన్మించారు. అయితే నేషనల్ కౌన్సిల్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ కమ్యూనికేషన్ (ఎన్సీఎస్టీసీ) ఆయన పుట్టిన రోజును కాకుండా, రామన్ ఎఫెక్ట్‌ను కనిపెట్టిన రోజును 'నేషనల్ సైన్స్ డే'గా స్వీకరించడంతో ఫిబ్రవరి 28 'భారత జాతీయ సైన్స్' దినోత్సవం అయింది. అమృత మహోత్సవాల నేపథ్యంలో వచ్చిన సైన్స్ డే కనుక 1947 నుంచి ఈ ఏడున్నర దశాబ్దాల కాలంలో శాస్త్ర సాంకేతిక రంగాలలో సాధించిన విజయాలను వేడుకగా జరుపుకోవడం సందర్భోచితమే అయినప్పటికీ... సైన్స్ వేడుకలకు 'విజ్ఞాన్ సర్వత్ర పూజ్యతే' అనే సంస్కృత తగిలింపును ఇవ్వడం సమంజమేనా అనే ప్రశ్న వస్తుంది. ఈ తగిలింపు వల్ల శాస్త్ర సాంకేతిక కృషి స్వదేశీ సంప్రదాయాల్లోని ఒక భాగం అయిందే తప్ప, ప్రత్యేకంగా ఒక భాగం అయినట్లనిపించడం లేదు. 'విజ్ఞాన్ సర్వత్ర పూజ్యతే' అంటే 'విజ్ఞానం అన్నిచోట్లా గౌరవం పొందుతుంది' అని. ఈ మాట, 'విద్వాన్ సర్వత్ర పూజ్యతే' అనే సంస్కృత శ్లోకభాగానికి అనుకరణ. ఆ శ్లోకంలోని విద్వాన్ అనే మాట స్థానంలో విజ్ఞాన్ అనే మాటను పెట్టి సైన్స్ డేకి ఉప శీర్షికగా తగిలించిన కారణంగా సైన్స్‌కు సంస్కృతి రంగును వేసినట్లయింది. డెబ్బై ఐదేళ్ల స్వాతంత్ర్య అమృత మహోత్సవాలకు ఒక గుర్తింపు ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రతి దాన్నీ 75తో బ్రాండింగ్ చేస్తోంది. 75 కార్యక్రమాలు, 75 పోస్టర్లు, 75 చిత్రాలు... ఇలా! ఆఖరికి సైన్స్ డేని కూడా 'అమృత'మయం చేయడంతో ఆ రోజును ఎందుకైతే ఉద్దేశించారో ఆ ఉద్దేశాన్ని తక్కువ చేసినట్లుగా అయింది. సైన్స్‌కి ప్రజాదరణ కల్పించడం అన్నది భారత్ సాధిం చిన శాస్త్ర పురోగతి, విజయాలు, మైలురాళ్లు... వీటికే పరిమితం అవకూడదు. శాస్త్రీయ విధానాలను ప్రజల నిత్యజీవితంలో భాగం చేయడం, ప్రజల్లోని మూఢనమ్మకాలను, అపోహలను తొలగించడం వంటి ప్రయత్నాలు కూడా ముఖ్యమైనవే. ప్రభుత్వేతర సంస్థలు, పౌర సమాజాల భాగస్వామ్యంతో ఈ పని చేయవచ్చు. భోపాల్ గ్యాస్ దుర్ఘటన తర్వాత ప్రజల్లో విషవాయువుల పట్ల జాగరూకత కల్పించి, వారిలో చైతన్యం తెచ్చేందుకు ఎన్సీఎస్టీసీ... తన ఆవిర్భావ సంవత్సరాలలో ఉండి కూడా... 'ఆలిండియా పీపుల్స్ సైన్స్ మూవ్‌మెంట్' అనే ఛత్రం కిందికి స్వచ్ఛంద సేవా సమూహాలన్నీ వచ్చేందుకు ఒక ఉత్ప్రేరకంగా పని చేయ గలిగింది! అదే సమయంలో 'కేరళ శాస్త్ర, సాహిత్య పరిషత్' తన జాతీయ సాక్షరతా మిషన్‌తో దేశవ్యాప్తంగా, భారత జన విజ్ఞాన యాత్రలు జరిపి, ప్రజల్ని మేల్కొలిపే ఒక మహా యజ్ఞాన్ని ప్రారంభించింది. సైన్స్‌ని ప్రజలకు చేరువగా తీసుకెళ్లేందుకు తొలిసారిగా ఎన్సీఎస్టీసీ దేశంలోని ప్రభుత్వ, పాక్షిక ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థలను కలుపుకొంటూ ఒక యంత్రాంగాన్ని సంస్థాగత పరి చింది. ఎన్సీఎస్టీసీ సహకారంతో శాస్త్రబృందాలు గ్రామాల్లో పర్యటించి దొంగ స్వాముల అసలు స్వరూపాలను, వారి మాయ మాటల్ని బట్టబయలు చేశాయి. అలాగే సూర్యగ్రహణంతో లంకె ఉన్న అనేక మూఢ నమ్మకాలను పటాపంచలు చేయగలిగాయి. విచిత్రం ఏమిటంటే, సైన్స్‌ను ప్రోత్సహించాలనీ, ప్రజల్లోకి తీసుకెళ్లాలనీ, సమాజంతో అనుసంధానం చేయాలనీ ప్రవచించే ప్రభుత్వ సంస్థలు ఇలాంటి జాగృతి కార్యక్రమాలకు మద్దతు ఇవ్వకపోవడం, స్వచ్ఛంద సంస్థలను కలుపుకొని వెళ్లకపోవడం! దేశంలోని సైన్స్, టెక్నాలజీ సంస్థలు... సైన్సుకు ప్రజల్లో ఆదరణ కల్పించేందుకు తమ పాత్రపై పునరాలోచన చేసుకోవాలి. జాతీయ ప్రయోగశాలలు, విశ్వ విద్యాలయాలు, ఐఐటీలు ప్రజ లకు సహాయకారిగా ఉండే వనరుల కేంద్రాలు అవాలి. శాస్త్రీయ సంస్థలు తమ నైపుణ్యాలు, ప్రసంగాలతో తమ చుట్టూ ఉన్న ప్రజల్లో సామాజిక చైతన్యం తెచ్చేందుకు కృషి చేయాలి. ఉదా: ఉన్నత విద్యాసంస్థల్లోని శాస్త్రవేత్తలు, సైన్స్‌లో సీనియర్ విద్యా ర్థులు... విద్యా సంస్థలకు వెళ్లి సైన్స్ బోధన మెరుగయ్యేందుకు సహాయపడవచ్చు. పిల్లలు పాఠశాల స్థాయిలోనే సైన్స్ రంగంపై ఆసక్తి ఏర్పడేందుకు ఈ 'సహాయక చర్యలు' తోడ్పడతాయి. బయటి నుంచి వచ్చిన వాళ్లంటే పిల్లలూ ఉత్సాహంగా వింటారు. వాతావరణ మార్పులు, ఇంధనం, ఆహార భద్రత, జల సంరక్షణ, రీసైక్లింగ్, ఇ–వ్యర్థాలు, వన్య ప్రాణుల రక్షణ వంటి శాస్త్ర, సాంకేతిక అంశాలపై ప్రజల ప్రత్యక్ష భాగస్వామ్యం ఎప్పుడూ అవసరమే. అందుకు వారిని సైన్స్ సన్నద్ధం చేస్తుండాలి. ప్రభుత్వం కూడా ఆర్భాటపు పథకాలు, ప్రణాళికలపై డబ్బును వృథా చేయకుండా సైన్స్ అభివృద్ధి రంగంలో ఉన్న సంస్థలకు ఆర్థిక వనరులను సమృద్ధిగా సమకూర్చాలి. అప్పుడే సైన్స్ వర్ధిల్లుతుంది. సైన్స్ డే ఉద్దేశం నెరవేరుతుంది.

# భక్తులు ప్రశాంత వాతావరణంలో శ్రీ త్రికోటేశ్వర స్వామి వారిని దర్శించుకునే విధంగా విధులు నిర్వర్తించండి:ఎస్పీ విశాల్ గున్ని

నరసరావుపేట.ప్రజాపాలన : భక్తులు వాతావరణంలో శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి వాడని దర్శించుకునే విధంగా పోలీసులు విధులు నిర్వహించాలని గుంటూరు రూరల్ ఎస్పీ విశాల్ గన్ని అన్నారు. సోమవారం కోటప్పకొండ తిరునాళ్ళ ఉత్సవాలకులి బందోబస్తు నిర్వహించడానికి హాజరైన లిపోలీస్ అధికారులు మరియు సిబ్బందికిలి కోటప్పకొండ నందు గల జిల్లా పరిషత్ పాఠశాలలో లిబందోబస్తు విధుల గురించి బ్రీఫింగ్లి నిర్వహించిన లిగుంటూరు రూరల్ ఎస్పీ విశాల్ గున్ని ఐపీఎస్. లిఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శ్రీ త్రికోటేశ్వర స్వామి వారి కోటప్పకొండ తిరునాళ్ళ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి చేయవలసిన అన్ని ఏర్పాట్ల గురించి గత పదిహేను రోజుల నుండి జిల్లా కలెక్టర్ ,నేను,మా డీఎస్పీ ,సీఐలు మరియు ఎస్సై లు పలు మార్లు సమీక్షలు నిర్వహించడం జరిగినదని అన్నారు .రాష్ట్ర పండుగ హెూదా కలిగిన కోటప్పకొండ లితిరునాళ్ళ ఉత్సవాలకు మొత్తం 2700 మంది పోలీస్ బలగాలతో బందోబస్తు నిర్వహిస్తున్నామని, ఈ ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రతి ఒక్కరు సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని మా పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి



బ్రీఫింగ్ నిర్వహించి,పలు సూచనలు ఇవ్వడం జరిగినదని తెలిపారు. లితిరునాళ్ళ ఉత్సవాలకు విచ్చేసే భక్తులతో సున్నితంగా వ్యవహరించాలని,ప్రతి ఒక్కరు ప్రశాంత వాతావరణంలో దేవుణ్ణి దర్శించుకోవడానికి కావలసిన అన్ని ఏర్పాట్లు చేయాలనీ సూచించడం జరిగినది, దేవుని దర్శనానికి విచ్చేసే భక్తులకు ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా, వాహనాల పార్కింగ్ ప్రదేశాల వద్ద,ప్రభల ప్రదర్శన ప్రాంతాల్లో, ముఖ్యంగా దేవుని దర్శించుకునే సమయంలో జన సందోహం స్థంభించకుండా తగిన చర్యలు తీసుకోవాలని మా పోలీస్ వారికి సూచించడం జరిగినది. లిమునుపెన్నడూ లేని విధంగా గత సంవత్సరం ఎక్కడ ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవకుండా మా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది విధులు నిర్వర్తించారని,ఈ సంవత్సరం కూడా ఆ విధంగానే విధులు నిర్వర్తిస్తారని ధీమా వ్యక్తం చేశారు. తిరునాళ్లకు విచ్చేసే భక్తులు మరియు ప్రజలు పోలీస్ వారికి సహకరించి, తిరునాళ్ళను విజయవంతం చేయడానికి కృషిచేయాలని ప్రజల్ని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ జిల్లా అదనపు ఎస్పీ రాజు ,డిఎస్పీ లు,సీఐ లు,ఎస్సై లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అర్బన్ జిల్లా వ్యాప్తంగా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసిన ఎస్పీ శ్రీ ఐశ్వర్య రస్తోగి



రాజమహేంద్రవరం :ప్రజాపాలన ప్రతినిధి: సోమవారం స్థానిక అర్బన్ జిల్లా ఎస్పీ శ్రీ ఐశ్వర్య రస్తోగి,వారు జిల్లా పోలీసు కార్యాలయంలో, సమావేశం హాలు నందు మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పోలీసు ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నందు ఎస్పీ అర్బన్ జిల్లా పరిధిలో గోదావరి నది ఘాట్ల వద్దకు మరియు శివాలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, భక్తులకు సాఫీగా దర్శనం జరిగేందుకు సమన్వయంతో క్యూ లైన్ లో భౌతిక దూరం పాటించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే అన్ని ముఖ్య గోదావరి నది ఘాట్ల వద్ద గజ ఈతగాళ్ల అందుబాటులో ఉండేవిధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. కోవిడ్-19 దృష్ట్యా పోలీసు సిబ్బంది, ప్రజలందరూ మాస్కులు తప్పనిసరిగా ధరించాలని సూచించడం జరిగింది. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలుగకుండా పార్కింగ్ కోసం ఏర్పాటు చేసిన స్థలాల్లోనే వాహనాలు పార్కింగ్ చేసే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఏటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పోలీసు అధికారులు, సిబ్బంది బందోబస్తు విధులు నిర్వర్తించాలని సూచించడం జరిగింది.

## స్వర్గీయ పతివాడ అంజలి పుట్టినరోజు సందర్భంగా జ్ఞాపకార్థం



రాజమండ్రి సిటీ,ప్రజాపాలన ప్రతినిధి ,ఫిబ్రవరి 28: రాజమండ్రి స్థానిక మోరంపూడి పదో వార్డు లో సిటీ స్పెషల్ యు.పి మున్సిపల్ స్కూల్ లో ఉన్న సుమారు 300 మంది పిల్లలకి స్టీల్ ప్లేట్లు పంపిణీ చేయడం జరిగింది కాకినాడ వాస్తవ్యులు పతివాడ ప్రసాద్ భార్య పతివాడ అంజలి స్వర్గీయులు అయినారు. వారి పుట్టినరోజు సందర్భంగా యాభై వేలు ఖర్చుపెట్టి స్కూల్లో పిల్లలకి ప్లేట్లు అదే విధంగా పిల్లలు వంట చేయడానికి వంట సామాగ్రి. అలాగే నాలుగు కుర్చీలు రెండు ఫ్యాన్లు. ఇవ్వడం జరిగింది. అదేవిధంగా స్కూల్లో పిల్లలందరికీ స్వీట్లు కూడా పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వైయస్ఆర్సిపి సీనియర్ నాయకులు నరవ గోపాలకృష్ణ, విద్యా కమిటీ చైర్మన్ ఆరేచిన్ని చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వెన్నపు ప్రదీప్ ,బోర్ర చందు, రాజు ,స్కూల్ హెచ్.ఎమ్ ప్రసాద్, కిరణ్ కుమార్, గోవిందు, సూర్య శేఖర్, టీచర్స్, అరుణ, సరస్వతి, హైమావతి,పార్వతి, వడ్డీ కోర్లలమ్మ, రఘుపతి మంగ విద్యార్థులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లాకు గుర్రం జాషువా పేరు పెట్టాలి: ఎమ్మార్పీఎస్



నరసరావుపేట.ప్రజాపాలన : గుంటూరు జిల్లా సమావేశం నరసరావుపేట టౌన్ ఇన్చార్జ్ గుండాల నగేష్ మాదిగ ఆధ్వర్యంలో నరసరావుపేట టౌన్ లోని విజయా రెసిడెన్సీ లో సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక సభ్యులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ పాల్గొన్నారు. ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం నరసరావుపేటకు గుర్రం జాషువా పేరు పెట్టాలని రేపు జరగబోయే సభను విజయవంతం చేయడం కొరకు అన్ని నియోజకవర్గాల నుండి భారీగా జనసమీకరణ చేయాలని కోరారు. మార్చి నెల 5 వతేదీన నర్సరావుపేట లో నూతనంగా ఏర్పాటు చేసిన చనర్సరావుపేట (పల్నాడు) జిల్లాకు విశ్వనరుడు, కవికోకిల, మహాకవి , శ్రీ గుర్రం జాషువా పేరు పెట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ (మార్చి నెల 5 వ తేదీన) మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ నరసరావుపేట కి వస్తున్నారు. వచ్చేనెల 5వ తారీఖున జరిగే మహా దీక్షకు పెద్ద ఎత్తున తరలి వచ్చి మహాదీక్షను జయప్రదం చేయాలని కోరారు. నరసరావుపేట నియోజకవర్గంలో ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉసురుపాటిబ్రహ్మయ్య మాదిగ. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక సభ్యులు ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకత్వంగుంటూరు జిల్లా ఇంచార్జి కూచిపూడి సత్యం మాదిగ ,గుంటూరు జిల్లా రాష్ట్ర నాయకులు వేటుకూరి విజయ్ కుమార్ మాదిగ, గుంటూరు జిల్లా సీనియర్ నాయకులు పొలిట్బ్యూరో సభ్యులు చలివేంద్రం మాదిగ, గుంటూరు జిల్లా అధికార ప్రతినిధి కనుమూరి కోటేశ్వరావు మాదిగ ,గుంటూరు జిల్లా సీనియర్ నాయకులు గుండాల ఆనంద్ మాదిగ, సీనియర్ నాయకులు రాములు మాదిగ, నరసరావుపేట ఇంచార్జి మల్లవరపు బాబు మాదిగ ,నరసరావుపేట టౌన్ ఇంచార్జి గుండాల నగేష్ మాదిగ, వినుకొండ నియోజకవర్గ ఇన్చార్జి చిరుగూరి నాగరాజు మాదిగ, గుండాల చంటి మాదిగ సోషల్ మీడియా ఇన్చార్జి నూనె చంటి మాదిగ, సోషల్ మీడియా ఇన్చార్జి బీసీకాలని నాయకులు మధు మాదిగ, శ్యాం మాదిగ ,జాన్ మాదిగ, గుండాల రాములు మాదిగ, యువసేన విభాగం సైదులు మాదిగ, మహిళా నాయకులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

## నిర్దేశిత గడువులోగా ఫిర్యాదుదారులకు తగు పరిష్కార మార్గం చూపాలి : ఎస్పీ శ్రీ ఐశ్వర్య రస్తోగి...



రాజమహేంద్రవరం :ప్రజాపాలన ప్రతినిధి :అర్బన్ జిల్లా ఎస్పీ శ్రీ ఐశ్వర్య రస్తోగి మరియు అడిషనల్ ఎస్పీ కె.లతామాధురి, సోమవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయం నందు సామాన్య ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 15 మంది ఫిర్యాదుదారుల అర్జీలను వారు స్వయంగా స్వీకరించి, వారి సమస్యల పూర్వాపరాలను అడిగి తెలుసుకుని వారికి రసీదులను అందించారు, వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి నిబంధనల, చట్ట ప్రకారం విచారణ జరిపించి ఫిర్యాదుదారుల సమస్యలు జాప్యం లేకుండా నిర్దేశిత గడువులోగా ఫిర్యాదుదారులకు తగు పరిష్కార మార్గం చూపాలని సూచించడం జరిగింది.

## పోలీమత్ స్కూలులో ఘనంగా సైన్స్ దినోత్సవం



ఉండి, ఫిబ్రవరి 28 (ప్రజాపాలన ప్రతినిధి) : అంతర్జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఉండి మండలం ఉండి గ్రామం కాపులపేటలోని పోలీమత్ స్కూలులో సోమవారం ప్రిన్సిపల్ బి.సాయిరమ్య, కరస్పాండెంట్ అంజన్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికితీసే విధంగా సైన్స్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కె.వి.కె సైంటిస్ట్ డాక్టర్ దెబోరా మెర్సీయనా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉందని విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉన్నారని విద్యార్థులు చేసిన ప్రయోగాలు ఎంతో ఆసక్తికరంగా ఉన్నాయని అన్నారు. డైరెక్టర్ అండ్ కరస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థులకు తరగతి గదులలో విద్యాబోధన కంటే వారిని వివిధ ప్రాంతాలకు తీసుకు వెళ్లి విద్యాబోధన చేయడం తమ పాఠశాల యొక్క ప్రాధాన్యతని తెలిపారు. ఏఎంసీ వైస్ చైర్మన్ బొచ్చు అచ్చారావు మాట్లాడుతూ విద్యార్థుల యొక్క ప్రతిభ చూడముచ్చటగా ఉందని విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం అభినందనీయమని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టిడిపి సీనియర్ నాయకులు యడ్లపాటి వెంకట్రావు కి నివాళులర్పించిన టిడిపి శ్రేణులు



నరసరావుపేట.ప్రజాపాలన :నరసరావుపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వర్గీయ యడ్లపాటి వెంకట్రావు కి నివాళులు అర్పించిన టీడీపీ నేతలు . సోమవారం నరసరావుపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి వర్యులు స్వర్గీయ యడ్లపాటి వెంకట్రావు కి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ధారు నాయక్, రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రాసాద్, రాష్ట్ర నాయకులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఎస్టీ సెల్ నాయకుడు శ్రీను నాయక్, తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్ధన్ బాబు, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్, పార్లమెంట్ నాయకులు బుజ్జి దొర, యార్డ్ వాలి, మన్నన్ షరీఫ్, మహమ్మద్ రఫీ, వలి, మాబు, పార్లమెంట్ మహిళా నాయకురాలు కనుమూరి లక్ష్మి, తెలుగు యువత నాయకులు మెడబిలిని కుమార్, మధు, ఎవిఆర్, సాగర్, సాల్మన్, విజయ్, రాజు తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భముగా నాయకులు మాట్లాడుతూ రైతు పక్షపాతి, యడ్లపాటి వెంకట్రావు మృతి బాధాకరమని, ప్రజా ప్రతినిధిగా ప్రజలకు, రైతు నాయకుడిగా వ్యవసాయ రంగం అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీకి క్రియాశీల నాయకుడిగా, రాజకీయాల్లో నైతిక విలువలు కల్గిన వ్యక్తి గా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా, పార్లమెంట్ సభ్యునిగా రాష్ట్ర అభివృద్ధికి ఆయన ఎనలేని కృషి చేశారన్నారు. సంగం డెయిరి వ్యవస్థాపక ఛైర్మన్ గా ఆయన సేవలు అందించారు. వెంకట్రావు గారి మృతి పార్టీకి తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేసారు.

## నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో యడ్లపాటికి ఘన నివాళి



నరసరావుపేట.ప్రజాపాలన :టీడీపీ కార్యాలయంలో యడ్లపాటి వెంకట్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు,నాయకులు,కార్యకర్తలు.సోమవారం పార్టీ కార్యాలయంలో డా.చదలవాడ మాట్లాడుతూ ఆచార్య ఎంజీ రంగా శిష్యుడుగా రాజకీయాలలోకి వచ్చి రైతులకు, పేద బడుగు బలహీన వర్గాలకు పలు సేవ కార్యక్రమాలు నిర్వహించారని అన్నారు.సుదీర్ఘ రాజకీయ నాయకులు,1962లోనే ఏకగ్రీవంగా ఎన్నికైన ఎమ్మెల్యే గా పేరుపొందన ఘనత యడ్లపాటి వెంకట్ రావు ది.తుదిశ్వాస విడిచే వరకు టీడీపీకి సేవ చేసారని కొనియాడారు.మాజీ రాజ్యసభ సభ్యుడిగా, ఎమ్మెల్యేగా,మంత్రిగా,జెడ్పీ చైర్మన్ గా ప్రజలకు మెరుగైన సేవలు అందించారని గుర్తు చేశారు.యడ్లపాటి మరణం టీడీపీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎస్టి కార్పొరేషన్ మాజీ చైర్మన్ దారు నాయక్,రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్దన్ బాబు,నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మెడబలిమి నవీన్, మైనార్టీ నాయకులు మబు,రఫీ,మీరవాలి,సుభాని,బాషా, దావల వెంకటేశ్వర్లు,హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



వినుకొండ (ప్రజాపాలన ప్రతినిధి ): స్థానిక గీతాంజలి పాఠశాల ఆవరణ నందు జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు అంబరాన్ని అంటాయి.ఈ సందర్భంగా చిన్నారులు పలు సైన్స్ నమూనాలను తయారుచేసి ఏర్పాటు చేసిన ప్రదర్శన సూపర్ లను విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీమతి టి. కృష్ణవేణి మాట్లాడుతూ చిన్నారులు సైన్స్ పై మక్కువ పెంచుకొని భవిష్యత్తులో భారత జాతి గర్వించే పౌరులుగా ఎదిగి తన జ్ఞానంతో దేశ అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. చిన్నారులు ప్రదర్శనలో ఉంచిన పలు నమూనాలు ఎంతో అద్భుతంగా వారి ఆలోచన స్థాయి వైజ్ఞానికంగా ఎంతో ఉత్తేజ భరితంగా ఉంది అని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ వై ఎల్. కిషోర్, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గోరంట్ల సమీపంలో హెూసన్నా మినిస్టరీ ఆధ్వర్యంలో బ్రదర్ ఏసన్న గుడారాల పండుగ



గుంటూరు,ప్రజాపాలన ప్రతినిధి: గోరంట్ల సమీపంలో బ్రదర్ ఏసన్న గారు నిర్మించిన హెూసన్నా మినిస్టరీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న గుడారాల పండుగ ప్రతి సంవత్సరం రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు లక్షలాదిగా హాజరవుతూ ఉంటారని పాస్టర్ అనిల్ కుమార్ తెలిపారు, ఈ సంవత్సరం గుడారాల పండుగ బ్రదర్ ఏసన్న నిర్వహించడం జరుగుతుంది అందుకుగాను కరోనా ను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సభలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు అదేవిధంగా వచ్చే భక్తులందరికీ అన్ని సౌకర్యాలు కల్పిస్తూ %=.ు.జ% మరియు రైల్వే అధికారులతో సంప్రదించి భక్తులందరికీ ఏర్పాట్లు చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు అందుకు వారు సానుకూలంగా స్పందించారు భక్తులందరూ 45 గుడారాల పండుగ లో ఈ సంవత్సరం పాల్గొని పరిశుద్ధాత్మ దేవుని ఆశీర్వాదము లో నింపుకొని వెళ్ళ గలరని ప్రార్థిస్తున్నాము ఈ గుడారాల పండుగ కార్యక్రమం లో చాలా మంది భక్తులు ముందుకు వచ్చి సేవా కార్యక్రమాలు అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రతి ఒక్క కుటుంబానికి శాంతి సమాధానం కలిగించాలని కోరుకుంటూ ఎన్నో చోట్ల నుంచి ఈ గుడారాల పండుగ ను ఎంతో ఘనంగా చేయటానికి వేలాది మంది పాస్టర్స్ పాస్టర్స్ అందరూ సందేశమును భక్తులందరికీ పంచడానికి వచ్చిన వారందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము. పాస్టర్ అబ్రహం, పాస్టర్ అనిల్ కుమార్, నిర్వహిస్తూ మీడియా మిత్రులకు తెలిపారు.

## స్పందన కార్యక్రమంలో 41 వినతుల స్వీకరణ



నరసాపురం, ఫిబ్రవరి 28 (ప్రజాపాలన ప్రతినిధి) : స్పందన కార్యక్రమంలో అందిన ప్రతి ఫిర్యాదును నిర్ణీత సమయంలో సత్వర పరిష్కారం చెయ్యాలని సబ్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ అధికారులను ఆదేశించారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల ప్రజల నుండి 41 ఫిర్యాదులను సబ్ కలెక్టర్ విష్ణుచరణ్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ మండలంలో స్పందన కార్యక్రమం జరుగుతుందని అయా మండల, వార్డు ప్రజలు స్థానికంగా ఉన్నచోటనే తమ సమస్యలను పరిష్కరించు కోవాలని పరిష్కారం కాని సమస్యలకోసం మాత్రమే డివిజన్ కార్యాలయంకు రావాలని సూచించారు. దీని వలన సమయం, డబ్బు ఆదా అవుతాయని అన్నారు. ఫిర్యాదుదారులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా కోవిడ్ నిబంధనలు పాటిస్తూ తమ సమస్యలు పరిష్కరించుకోవాలని సబ్ కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిపాలన అధికారి యస్.వి.సుబ్రహ్మణ్యం, కె ఆర్.సి తశీల్దార్ ఆర్.వి. కృష్ణారావు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ రాజకీయ వేదిక నిర్మాణానికై ఆహ్వానం

రాజమండ్రి సిటీ, ప్రజాపాలన ప్రతినిధి , ఫిబ్రవరి 28 : ముసుగులో బ్రతుకుతున్న హైదరాబాది ఆంధ్రులకు బుద్ధి చెప్పాలి. స్వచ్ఛమైన ఆంధ్ర పార్టీలను, నేతలను ప్రతి ఆంధ్రుడు ప్రోత్సహించాలని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (ఆర్పిసి )ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టీ వారాంతపు సమావేశంలో ఆర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. ఏపిలో గల 13 జిల్లాల్లో గల ఉద్యమ కారులను , సంఘ సేవకులను, అభ్యుదయ వాదులను, ప్రగతి బావాలు గల యువతి యువకులను రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రత్యక్ష ప్రత్యామ్నాయ రాజకీయ నిర్మాణ వేదికలో భాగస్వాములు కావాలని, అన్యాయమై పోతున్న ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి మార్గదర్శకులుగా



నిలవాలని, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని నేటి పాలకులు, విదేశీ స్వదేశి కార్పొరేట్ శక్తులు దోచుకు పోతున్నాయని, ఆంధ్రప్రదేశ్ సంపదను చెరుకు గడ వలే పిప్పు చేసేస్తున్నారని, దోపిడిని ప్రశ్నించిన ఎదిరించిన లాఠీలతోను, తుపాకులతోను, అక్రమ కేసులతోను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, పాలకులు రాజ్యాంగ హక్కులను కాళ్లతో తన్నుతున్నారని, ప్రజా స్వామ్యపు హక్కులు ప్రజల కోసం ఏ మాత్రం ఉపయోగ పడటం లేవని, పెట్టుబడి దారులకు, అక్రమార్కులకు కాపలా కుక్క వలే ఊడిగం చేస్తుందని, చట్టం కాపాడుతుంది, న్యాయం రక్షిస్తుంది అనే నమ్మకం నేటి పౌరుల్లో 2% కూడా లేకపోవటం పాలకుల చేతకాని తనానికి నిదర్శనం అని, దమ్మున్న నేతలను, భాద్యత గల నాయకులను మాత్రమే పౌరులు చట్ట సభలకు పంపాలని, నేటి పాలకులకు, వీధి దొంగలకు పెద్ద తేడా ఏమి కనబటం లేదని,కార్పొరేట్ మీడియా సైతం టోపీ ముసుగులో వుంటున్న వీధి దొంగలకు, రాజకీయ విటులకు అత్యధిక ప్రాధాన్యను కల్పిస్తు ప్రజా స్వామ్య విలువలను భ్రష్ట పట్టిస్తున్నారని ఆయన తీవ్ర ఆవేదన చెందారు. హైదరాబాద్ లో ఖరీదైన విలాశ స్థిర నివేశాలు ఏర్పర్చుకుంటు, ఖరీదైన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకుంటు హైదరాబాద్ చిరునామాను ఒక హోదాగా అలవరచుకున్న నేటి హైదరాబాదిలు కాలక్షేప రాజకీయాలు సాగిస్తు ఆంధ్రప్రదేశ్ వనరులను ఇతరులకు దోచిపెడుతున్నారని, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ యుద్ధ ప్రాతిప్రతికన అభివృద్ధి చెందాలి అంటే విలువైన మన సంపదతో ఆంధ్రులు సంపన్నులుగాను, మన రాష్ట్రం సంపన్న రాష్ట్రం గా స్థిరపడాలి అంటే ప్రత్యామ్నాయ నూతన రాజకీయ నిర్మాణ వేదికలో 13 జిల్లాల ప్రజలు , ఉద్యమ కార్యోన్ముకులు ప్రత్యక్ష భాగస్వాములు కావాలని, ఆంధ్రప్రదేశ్ జిల్లాల ప్రాతినిత్యానికి రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (ఆర్పిసి)భాద్యలు చేపట్టటానికి సిద్ధపడి ముమ్మలను సంప్రదించాలని ఆర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆర్పిసి సెక్యులర్స్ సర్వశ్రీ డివిఆర్ మూర్తి,దుడ్డె త్రినాధ్, కాసా రాజు, దుడ్డె సురేష్ , సిమ్మా దుర్గారావు, వర్ధనపు శరత్ కుమార్, వాడపల్లి జ్యోతిష్ , పిల్లాడి ఆంజనేయులు, కొల్లి సిమ్మన్న ,మట్టపర్తి తులసి, నాగూరి అన్నపూర్ణ , మాసా అప్పాయమ్మ , సయ్యద్ గౌస్, కొలిపిల్లి లక్ష్మణరావు, ఇళ్ల నాగ శైలజ, కొత్తపల్లి సుధాకర్ తదితరులు పాల్గొనియున్నారు.

# సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచాలి: పిడిఎస్‌యు డిమాండ్

విజయవాడ,ప్రజా పాలన ప్రతినిధి : రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచాలని కోరుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ( పిడిఎస్ యు) ఆధ్వర్యంలో ధర్నా చౌక్ లో సోమవారం నాడు విద్యార్థులు ధర్నా చేశారు. “ధరల కనుగుణంగా మెస్ కాస్మొటిక్ ఛార్జీలు పెంచాలని”, “46 రూపాయలకు మూడు పూటల భోజనం సిగ్గు సిగ్గు”, ఖాళీగా ఉన్న హాస్టల్ సిబ్బంది పోస్టులు భర్తీ చేయాలని, దోమ తెరలు సరఫరా చేయాలని, హాస్టళ్లకు మౌలిక సౌకర్యాలు కల్పించాలని విద్యార్థులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ధర్నానుద్దేశించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్. రాజశేఖర్, జాతీయ కన్వీనర్ ఎం. రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ 1051, ఎస్టీ 640, బీసీ 1152, మైనారిటీ 118 సంక్షేమ వసతి గృహాల్లో లక్షలాది మంది విద్యార్థులు అరకొర సౌకర్యాలతో చదువుతున్నారని వీరి సంక్షేమాన్ని ప్రభుత్వం గాలికొది లేసింది అన్నారు. హైస్కూల్ హాస్టల్ విద్యార్థులకు నెలకు 1050, కాలేజీ హాస్టల్ విద్యార్థులకు నెలకు 1,400 రూపాయలు ప్రభుత్వం ఇస్తుందన్నారు. అంటే రోజుకి 46 రూపాయలతో మూడు పూటల భోజనం ఎలా సాధ్యమని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జైల్లో ఖైదీలకు ఇచ్చేటువంటి మెనూ కూడా సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు ఇవ్వలేకపోవడం బాధాకరమన్నారు. అలాగే విద్యార్థులకు ప్రతి నెల ఇవ్వవలసిన కాస్మొటిక్ ఛార్జీలు కూడా గత ఆరు నెలల నుంచి ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వారి జీతాలను 150 రెట్లు పెంచుకుంటున్నారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థుల దగ్గరకు వచ్చేసరికి నిధులు లేవని చేతులెత్తేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 70 శాతం హాస్టల్స్ కు సొంత భవనాలు లేవని, వందలాది వార్డెన్ పోస్ట్ లు వాచ్ మెన్, కుక్, కామాటి వంటి పోస్టులు ఖాళీగా ఉన్న ప్రభుత్వం భర్తీ చేయడం లేదన్నారు. హాస్టల్ విద్యార్థులుకు దోమలు కుట్టడం వల్ల సీజనల్ వ్యాధులకు విద్యార్థులు గురవుతున్నారన్నారు. తక్షణమే దోమతెరలు ఏర్పాటుచేసి వారి ఆరోగ్యాన్ని కాపాడాల్సిన ప్రభుత్వం




నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. తక్షణమే ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యల పరిష్కారం చేయాలని, హైస్కూల్ హాస్టల్ విద్యార్థులకు నెలకు 2000, కాలేజీ హాస్టల్ విద్యార్థులకు నెలకు 3000 రూపాయలు మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. కాస్మొటిక్ ఛార్జీలు నెలకు 300 రూపాయలకు పెంచాలి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టల్స్ లో ఖాళీగా ఉన్న అన్ని రకాల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేకపోతే రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు... ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎల్.సాహస. పిడిఎస్ యు నగర అధ్యక్షుడు జె.శివ, సందీప్,తేజ, షేహినాజ్, నిహారిక, రియాజ్ రాంప్రసాద్, వేణు... తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎమ్మెల్యేని కలిసిన అంజుమన్ ఎ ఇస్లామీయ నూతన అధ్యక్షుడు మాము



పొన్నూరు ఫిబ్రవరి28( ప్రజా పాలన ప్రతినిధి) :ఇటీవల కమిటీ పొన్నూరు నియోజకవర్గం అంజుమన్ ఏ ఇస్లామియా అధ్యక్షుడిగా ఎన్నికైన మహమ్మద్ మాము కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే కిలారి రోశయ్య మర్యాదపూర్వకంగా తన కార్యాలయంలో కలిశారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మాము ను ఎమ్మెల్యే కిలారి రోశయ్య దుశ్శాలువతో సన్మానించారు. వైయస్సార్ సిపి నాయకులు మాము ను పుష్పగుచ్చాలు లతో అభినందనలు తెలిపారు. అనంతరం మాము మాట్లాడుతూ ముస్లిం సమాజానికి కృషి చేస్తానని అలానే తనను గెలిపించిన ముస్లిం సమాజానికి రుణపడి ఉంటానని ఆయన పేర్కొన్నారు

## ప్రజలకు అందిస్తున్న సేవలలో ఎదురౌతున్న సమస్యల పరిష్కారానికి చర్యలు




విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి, : అధికారులతో కలిసి స్పందన కార్యక్రమము నిర్వహించారు. ప్రజలు అందించిన అర్జీలను స్వీకరించి, వారి యొక్క ఇబ్బందులను అడిగి తెలుసుకొన్నారు. నగరపాలక సంస్థ సేవలలో ప్రజలు ఎదుర్కోను ఇబ్బందులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు.కాగా నేటి స్పందన కార్యక్రమములో మొత్తం 13 అర్జీలు స్వీకరించుట జరిగిందని. వాటిలో అదనపు కమిషనర్ (జనరల్) 1, పట్టణ ప్రణాళిక విభాగం – 5, పబ్లిక్ హెల్త్ విభాగం 3, రెవెన్యూ 1, ఇంజనీరింగ్ విభాగం 3.ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా.జి.గీతాభాయి, సిటి ప్లానర్ జి.వి.జి.ఎస్.వి ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ (రెవిన్యూ) డి.వెంకటలక్ష్మి, ఎస్.ఇ నరసింహ మూర్తి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. సర్కిల్ కార్యాలయాలలో స్పందన 3 అర్జీలను స్వీకరించిన జోనల్ కమిషనర్లు.సర్కిల్ కార్యాలయాలలో జోనల్ కమిషనర్లు స్పందన కార్యక్రమము నిర్వహించగా సర్కిల్ 1 కార్యాలయంలో ఇంజనీరింగ్ విభాగం 1, సర్కిల్ – 2 కార్యాలయంలో ఇంజనీరింగ్ విభాగం 1, రెవెన్యూ 1 అర్జీలు అందించగా సర్కిల్ 3 కార్యాలయంలో ఎటువంటి అర్జీలు సమర్పించి యుండలేదని జోనల్ కమిషనర్లు తెలియజేసారు.

## మహా శివ రాత్రి పర్వదినాన్ని శ్రీ బాల త్రిపుర సుందర సమేత శ్రీ సారంగాధరేశ్వర స్వామి వారి ఆలయం లో ప్రత్యేక పూజలు: నిర్వహణ అధికారి ఎన్.నాగేశ్వరరావు



రాజమండ్రి సిటీ,ప్రజాపాలన ప్రతినిధి , ఫిబ్రవరి 28 : రాజమండ్రి స్థానిక సారంగధర మెట్ట కోరుకొండ రోడ్ నందు మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని 1 వ తేదీన మంగళవారం మహా శివరాత్రి మహోత్సవ ఆహ్వానాన్ని ఆలయ నిర్వహణ అధికారి ఎన్.నాగేశ్వరరావు భక్తులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1వ తేదీ ఒకటో తేదీ మంగళవారం మహాశివరాత్రి సందర్భంగా సాయంత్రం 4:16 నిమిషాలకు విఘ్నేశ్వర పూజ అంకురార్పణ ధ్వజారోహణ మరియు 4 30 నిమిషాలకు స్వామి వారి ఊరేగింపు 09:16 నిమిషాలకు ధనిష్ట నక్షత్రం కన్యా లగ్నమందు శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత విశ్వేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవం జరుగును.అలాగే రాత్రి 11:30 నిమిషాలకు స్వామివారికి లింగోద్భవ కాలం, అభిషేకం ,లక్షపత్రి పూజ, కుంకుమ పూజలు నిర్వహించబడును. 2వ తేదీ బుధవారం 6:40 నిమిషాలకు సదశ్యము,3న గురువారం ఉదయం 9 40 నిమిషాలకు నాగవల్లి వసంతోత్సవము త్రిశూల స్నానము రాత్రి ఏడు ఐదు నిమిషాలకు శ్రీ స్వామి వారికి పుష్పత్సవము, అలాగే స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ లవ నామ సంవత్సర మాఘ బహుళ త్రయోదశి చతుర్దశి అనగా 1 తేది నుండి మంగళవారం నుండి మూడో తేదీ గురువారం వరకు జరుగును ఆలయంలో మహా శివరాత్రి రోజున శ్రీ స్వామివారి లింగోద్భవ కాలంలో జరుగు ప్రత్యేక అభిషేకములు కుంకుమ పూజలు రెండు వందల రూపాయలు పురోహితుల దక్షిణ పూజ సామాగ్రి తో సహా చెల్లించి తగు రసీదు పొందగలరు లడ్డూ ప్రసాద ఇవ్వబడును కావున యావన్మంది భక్తులు పాల్గొని శ్రీ స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి ధరించి ప్రార్థన అని భక్తులందరూ ఈ కోవిడ్ నిబంధనలు గాను మాస్కులు శానిటైజర్ తప్పకుండా పాటించాలని నాగేశ్వరరావు తెలియజేశారు.

## విజ్ఞాన్స్‌లో ఘనంగా నేషనల్ సైన్స్ డే




పొన్నూరు ఫిబ్రవరి28(ప్రజా పాలన ప్రతినిధి) :చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో సోమవారం నేషనల్ సైన్స్ డే సంబరాలను ఘనంగా నిర్వహించామని వర్సిటీ ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్, ఐక్యూఏసీల సంయుక్త ఆధ్వర్యంలో “ ఇంటిగ్రేటెడ్ అప్రోచ్ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫర్ సస్టేనబుల్ ఫ్యూచర్” అనే అంశంపై సైన్స్ డేను నిర్వహించామన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముంబాయిలోని బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్‌లోని కెమిస్ట్రీ డివిజన్ డాక్టర్ ఎస్.ఎన్.ఆచారీ వర్చువల్ విధానంలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవిడ్ వంటి అవాంతరాలను ఎదుర్కోవడంలో సైన్స్ పాత్ర ఎనలేనిదన్నారు. దశాబ్ధాలుగా గడిచిన అనుభవం, సేకరించిన పరిజ్ఞానం ఆధారంగా శాస్త్రవేత్తలు స్వల్పకాలంలోనే కోవిడ్ టీకాలను ఉత్పత్తి చేసి వేగంగా జనబాహుళ్యానికి అందించగలిగారన్నారు. ప్రభుత్వాలు బడ్జెట్‌లో శాస్త్రసాంకేతిక రంగాలలో పరిశోధన, అభివృద్ధికి గణనీయంగా నిధులు కేటాయించాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో ఆధునిక ప్రయోగశాలల ఏర్పాటుపై పాలకులు దృష్టిసారించడం అత్యవసరమన్నారు. విద్యార్థులకు తార్కిఖంగా, విమర్శనాత్మకంగా ఆలోచించే వాతావరణాన్ని కల్పించాలని తెలియజేసారు. విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వాన్ని నేర్పాలని పేర్కొన్నారు.

## యడవల్లి దళిత, గిరిజన రైతుకు జరిగిన అన్యాయంపై సామాజిక చైతన్య యాత్ర: అఖిలపక్ష నాయకులు




చిలకలూరిపేట:(ప్రజా పాలన) మండలంలోని యడవల్లి దళిత ,గిరిజన రైతుల సామాజిక చైతన్య యాత్రకు సంఘీభావంగా సోమవారం పట్టణలోని సిపిఎం కార్యాలయంలోని ఏలూరు సిద్ధయ్య హాలు నందు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని యడవల్లి దళిత, గిరిజన రైతుల ఉద్యమానికి తమ సంపూర్ణ మద్దతును తెలియజేశారు. 2013 భూ సేకరణ చట్టం అమలు చేయకుండా వారి వద్ద నుండి భూములను కారుచౌకగా తీసుకోవడాన్ని వీరంతా ఖండించారు. ప్రభుత్వం ఇళ్ల స్థలాల కోసం ఎకరం 26 లక్షలకు కొనుగోలు చేసి అదే భూమిని దళితుల వద్దనుండి మాత్రం ఎనిమిది లక్షలకే తీసుకోవడం పట్ల వ్యతిరేకించారు. యడవల్లి దళిత,గిరిజనులు గత నాలుగు నెలలుగా రకరకాల పద్ధతుల్లో ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారు.అందులో భాగంగానే మార్చి 3వతేదీ నుండి7 తారీఖు వరకు పాదయాత్రకు పిలుపునివ్వడం జరిగింది. ఈ పాదయాత్ర యడవల్లిలో మొదలై అనేక గ్రామాలను తాగుతూ 7వతేది కలెక్టరేట్ కు చేరుకుంటుందని తెలిపారు. ఈ ఉద్యమానికి ప్రజలు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, పార్టీ నాయకులు అందరూ ప్రత్యక్షంగా పాల్గొనాలని వారు కోరారు. ఈ ఉద్యమానికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ కన్వీనర్ ఎం. రాధాకృష్ణ నల్లమడ రైతు సంఘం నాయకులు డాక్టర్ కొల్లా రాజ మోహన్ రావు సిపిఎం పట్టణ కార్యదర్శి పేరు బోయిన వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పెద్దిరాజు, నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం, జన క్రాంతి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ గౌస్ బాషా, హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ మునాఫ్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు ఇనగంటి జగదీష్,తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం రైతుల హామీలను అమలు చేయాలి: వామపక్ష, టిడిపి నాయకులు



చిలకలూరిపేట :(ప్రజా పాలన)పట్టణంలో అల్లూరి సీతారామ రాజు విగ్రహం వద్ద రైతు సంఘాలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం రైతాంగ విద్రోహ దినం సభ బొల్లు శంకర్ రావు అధ్యక్షతన సోమవారం జరిగింది. డిసెంబర్ 9వ తారీఖున రైతు ఉద్యమ నేతలతో కేంద్ర ప్రభుత్వం వ్రాతపూర్వకంగా చేసుకున్న ఒప్పందం కేంద్ర ప్రభుత్వం ఉల్లంఘించిందని పేర్కొన్నారు.పలువురు నాయకులు మాట్లాడుతూ చనిపోయిన రైతాంగానికి పరిహారం చెల్లిస్తామని, మద్దతు ధరలు ప్రకటిస్తామని, రైతుల మరణానికి కారణమైన వారి కుటుంబానికి సంబంధించిన మంత్రిని భద్రత చేస్తామని, మంత్రిని తొలగిస్తామని, రైతుల పై ఉన్న కేసులను ఉపసంహరిస్తామని, చేసిన వాగ్దానాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం అమలు చేయకుండా ద్రోహం చేసిందని పేర్కొన్నారు. ఈ సభలో గుర్రం పూర్ణచంద్రరావు, అంబటి శోభన్ బాబు అంబటి శోభన్ బాబు అంబటి శోభన్ బాబు, కొండపూర్ హరిబాబు, సీఎం భారతి సృజన, పేలూరి రామారావు, చంద్ర రామ్మోహన్, కొండలరావు, ఏలూరు రామారావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు ప్రతాపరెడ్డి, కార్మిక సంఘం నాయకులు బోయిన వెంకటేశ్వర్లు తోపాటు పలువురు పాల్గొన్నారు.

## అసెంబ్లీ నియోజకవర్గాల పరిశీలకులుగా “పేట”నుంచి నలుగురు టిడిపి నాయకులు



చిలకలూరిపేట:(ప్రజా పాలన)తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అసెంబ్లీ నియోజకవర్గాలకు పరిశీలకులుగా నియమితులైన, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరీముల్లా , నాతాని ఉమామహేశ్వరరావు , ఇనగంటి జగదీష్ బాబు, భీమవరపు సుబ్బారావు కు చిలకలూరిపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నేతలు శుభాకాంక్షలు తెలిపారు. మచిలీపట్నం నియోజక వర్గానికి షేక్ కరీముల్లాని, చీరాల నియోజక వర్గానికి నాతాని ఉమామహేశ్వరరావుని, విజయవాడ ఈస్ట్ నియోజక వర్గానికి ఇనగంటి జగదీష్ బాబుని, అద్దంకి నియోజక వర్గానికి భీమవరపు సుబ్బారావుని నియమించడం జరిగింది. తమ పై నమ్మకం ఉంచి,ఇచ్చిన బాధ్యతను అంకితభావంతో నిర్వహించి పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని తెలియజేశారు.నారా చంద్రబాబు నాయుడుకి, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావులు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

## జాతీయ సైన్స్ డే



వినుకొండ (ప్రజాపాలన ప్రతినిధి): జాతీయ సైన్స్ డే సందర్భంగా వినుకొండ పట్టణంలోని గుడ్ షెఫర్డ్ స్కూల్ లో వైజ్ఞానిక ప్రదర్శనను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. భౌతిక శాస్త్రం లోని పలురకాల అంశాలను తీసుకొని అయస్కాంత శక్తిని విద్యుత్ శక్తిగా మార్చడం, వ్యాక్యూమ్ క్లీనర్ తయారీ, సోలార్ శక్తిని వినియోగించటం, రసాయన శాస్త్ర విభాగంలో ఫర్టిలైజషన్, ఎలెక్ట్రోప్లేటింగ్ అను పరిమాణా నిర్మాణాలు ఆమ్ల వర్షాలు, జీవశాస్త్ర విభాగం లో కాలేయం, ఊపిరితిత్తులు, గుండె, మెదడు నిర్మాణాల గురించి వివరించుట రక్త పరీక్షలు చేసి బ్లడ్ గ్రూప్ టెస్టింగ్, షుగర్ టెస్ట్ నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ విన్న రెడ్డి మాట్లాడుతూ సైన్సు ప్రదర్శన ద్వారా పిల్లలలో సృజనాత్మకత శక్తి పెరుగుతుందని పాఠశాల బోధన కంటే తయారుచేయడంలో మేధాశక్తి పెంచుకో కలుగుతారని చెప్పారు. పాఠశాల ప్రిన్సిపాల్ గోపాలుని సునీత, మాట్లాడుతూ వైజ్ఞానిక శాస్త్రం ఎంతో విలువైనదని వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్టణ సీఐ. రమేష్ బాబు, మరియు ఎం. ఈ. ఓ. జఫర్ ఉల్లాఖాన్, ముఖ్య అతిథులుగా పాల్గొని వైజ్ఞానిక ప్రదర్శనను తిలకించారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు విద్యార్థులను ఉత్తేజపరిచారు.

## "టైలర్స్ డే" కార్యక్రమంలో పాల్గొన్న కోన రఘుపతి



బాపట్లప్రజాపాలన ప్రతినిధి:- సోమవారం టైలర్స్ డే సందర్భంగా అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉప సభాపతి కోన రఘుపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దర్జీలను ఆదుకొనేందుకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం రూ.10,000 అందిస్తుందని, తద్వారా అద్దె, కరెంట్ ఖర్చులకు ఉపయోగించుకొనే వెలుసుబాటు కలిగిందని, టైలర్స్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టైలర్స్ అసోసియేషన్ కి సంబంధించిన యూనియన్ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పలు శైవ క్షేత్రాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

వినుకొండ (ప్రజాపాలన ప్రతినిధి): మహాశివరాత్రి పండుగ శుభ సందర్భంగా పలు శైవ క్షేత్రాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపిన డిపో మేనేజర్ కోటేశ్వరనాయక్. మహాశివరాత్రి మంగళవారం ఉదయం నుంచి బొల్లాపల్లి మండలం మన్నెపల్లి తండా కు 03, ప్రకాశం జిల్లా త్రిపురాంతకం కు 06, కర్నూలు జిల్లా శ్రీశైలం కు 14, కొటప్పకొండ కు 35 బస్సులు నడుపుతున్నట్లు సమాచారాన్ని అందచేశారు.

కొటప్పకొండ కు పెద్ద లకు 60/-, పిల్లల కు 30/-,
త్రిపురాంతకం కు పెద్ద లకు 40, పిల్లలకు 20/-,
మన్నెపల్లి తండా కు పెద్దలకు 40/-, పిల్లలకు 20/- రూపాయిలుగా ఛార్జీలు నిర్ణయించినట్లు తెలిపిన ఆర్టీసీ డిపో మేనేజర్ కోటేశ్వరనాయక్.

## శ్రీ బాల కోటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేసిన కిలారి



పొన్నూరు ఫిబ్రవరి28( ప్రజా పలన ప్రతినిధి) :మహాశివరాత్రి పండుగ సందర్భంగా వడ్లమూడి శ్రీ బాల కోటేశ్వర స్వామి దేవాలయంలో పొన్నూరు ఎమ్మెల్యే కిలారి రోశయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ మర్యాదలతో పూజారులు ఎమ్మెల్యే కిలారి రోశయ్య వెంటపెట్టుకుని స్వామివారి దర్శనం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట జిల్లా పరిషత్ చైర్మన్ క్రిస్టిన పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో దీప్తి



పొన్నూరు ఫిబ్రవరి28( ప్రజా పాలన ప్రతినిధి) :మండల పరిధి పెదపాలెం గ్రామంలోని సచివాలయాన్ని సోమవారం ఎంపీడీవో అత్తోట దీప్తి తనిఖీ చేశారు. సచివాలయంలోని సిబ్బంది హాజరు తనిఖీ చేసి కార్యాలయానికి వచ్చే వివిధ దరఖాస్తులు తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు అందించారు. జగనన్న వన్టైమ్ సెటిల్మెంట్ పై గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. సచివాలయ సిబ్బంది గ్రామంలోని ప్రజలకు జవాబుదారీగా ఉండాలని ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తూ నూరు శాతం అమలయ్యే విధంగా కృషి చేయాలని ఆమె అన్నారు .ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఇ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## యడ్లపాటి వెంకట్రావుకి సంతాపం తెలిపిన జివి.ఆంజనేయులు



వినుకొండ (ప్రజాపాలన ప్రతినిధి ): రాజకీయ కురువృద్ధులు, మాజీ మంత్రి, మాజీ రాజ్యసభ సభ్యులు యడ్లపాటి వెంకట్రావు గారికి నరసరావుపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు గారు సంతాపం తెలిపారు. సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం కలిగిన యడ్లపాటి రాజకీయ జీవితం ఎంతో ఆదర్శప్రాయంగా సాగిందని అన్నారు. రాష్ట్ర మంత్రిగా, జడ్పీ చైర్మన్గా, రాజ్యసభ సభ్యునిగా పని చేసిన ఆయన తాను చేపట్టిన పదవులకు వన్నెతెచ్చారని పేర్కొన్నారు. యడ్లపాటి జీవితం ప్రతీతరానికి స్ఫూర్తిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. యడ్లపాటితో తనకు ఉన్న అనుబంధాన్ని జీవి ఆంజనేయులు గారు ప్రత్యేకంగా గుర్తు చేసుకున్నారు. రాజకీయాల్లో అరుదైన వ్యక్తిగా యడ్లపాటి ఎప్పటికీ గుర్తుండిపోతారని అన్నారు. వెంకట్రావు గారి ఆత్మకు శాంతి చేకూరాలని జీవి ఆంజనేయులు గారు ప్రార్థించారు.

## త్రిముఖ పోటీలో మాము గెలుపు

పొన్నూరు ఫిబ్రవరి28 ప్రజా పాలన ప్రతినిధి :ఉత్కంఠగా జరిగిన అంజుమన్ ఎ ఇస్లామియా ఎన్నికల్లో త్రిముఖ పోటీలో మాము 550 ఓట్ల మెజార్టీతో అఖండ విజయం సాధించాడు. ఉత్కంఠగా జరిగిన అంజుమన్ ఏ ఇస్లామియా ఎన్నికల నేపథ్యంలో ఒకే ఒక్కడు మాము గెలుపు సొంతం చేసుకున్నాడు. గెలుపొందిన మామకి పలువురు ముస్లిం పెద్దలతో పాటు యువకులు పెద్ద ఎత్తున ఘనంగా సన్మానించారు.

## ది అమలాపురం కాలేజీ లో సైన్స్ డే సెలబ్రేషన్స్



అమలాపురం, ప్రజా పాలన ప్రతినిధి.. స్థానిక ది అమలాపురం కాలేజీలో విద్యార్థులు సైన్స్ డే ను ఘనంగా జరుపుకున్నారు. భారతదేశ భౌతిక శాస్త్రవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత సర్ సి వి రామన్ భౌతిక శాస్త్రంలో రామన్ ఫలితం కనుగొన్నందుకుగాను ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినం గా ప్రకటించారు. ఈ సైన్సు దేను పురస్కరించుకుని విద్యార్థులందరూ తమ తమ మేధోసంపత్తి తో అనేక సైన్స్ ప్రాజెక్ట్ లను తయారుచేసి వాటిని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు, ప్రిన్సిపల్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం జాతీయ వర్కింగ్ చైర్మన్ చేతుల మీదుగా నియామకం పత్రాన్ని అందుకున్న ఆర్.బాలరాజు



గుంటూరు ప్రజాపాలన ప్రతినిధి : అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం హైదరాబాద్ కార్యాలయం నందు ఆదివారం జరిగిన సమావేశంలో అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం జాతీయ వర్కింగ్ చైర్మన్, అంబాసిడర్ డాక్టర్ ప్రముఖ న్యాయవాది గాజులపల్లె. గోపి కృష్ణ చేతుల మీదుగా నియామకం పత్రాన్ని బాలరాజు కు అందజేశారు.ఈ నియామకం కోసం క్రియాశీలక పాత్ర పోషించిన అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం జాతీయ ఎన్ఫోర్స్మెంట్ ఉపాధ్యక్షుడు అంబాసిడర్ డాక్టర్.సి. ఏ.రమేష్ బాబు రంగాపల్లె గోపి కృష్ణ లకు ఈ సందర్భంగా బాలరాజు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా జాతీయ వర్కింగ్ చైర్మన్ గోపి కృష్ణ మాట్లాడుతూ ఆర్ బాలరాజు గత ఎనిమిది సంవత్సరాలుగా జాతీయ మానవ హక్కుల సమితి నకు సేవలను ఎన్నో చేశారు అని మొదట గుంటూరు జిల్లా సెక్రటరి నుండి అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం లో తన పాత్ర మరియు ఉనికిని కనపరచిన బాలరాజు అంచెలంచెలుగా సేవలు అందించిన గుర్తింపు గా ఈరోజు జాతీయ కార్యవర్గం లో ఉపాధ్యక్షులు స్థానానికి రావడం చాలా ఆనందంగా ఉంది అన్నారు, అంబాసిడర్. డాక్టర్. సి ఏ. రమేష్ బాబు. రంగపల్లె గారు మాట్లాడుతూ ఆర్ బాలరాజు అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం అభివృద్ధికి ప్రత్యేక కృషి చేయాలన్నారు. ముందు జరగనున్న కార్యక్రమాల ద్వారా జాతీయ స్థాయిలో అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని కోరారు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు అందరికీ విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు నాజీయ.లాలని గారు, లలిత గారు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉపకరణాలు పంపిణీ



వినుకొండ (ప్రజాపాలన ప్రతినిధి): పట్టణంలో శాంతి సంక్షేమ అభివృద్ధి సేవా సంఘం వారి ఆధ్వర్యంలో ఎం. పి .పి. ఎస్. 9వ వార్డు ఓబయ్య కాలనీలోని స్కూల్ నందు అధ్యక్షులు జె.యోహాను, మరియు స్కూల్ హెచ్ఎం వజ్ర కుమారి చేతుల మీదగా విద్యార్థిని విద్యార్థులకు 70 మందికి కి పలకలు, బలపాలు,చాక్లెట్లు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. అధ్యక్షులు జె.యోహాను మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా సంఘం కమిటీ ఆధ్వర్యంలో అనేకమంది పేద విద్యార్థులకు వితంతువులకు అనేక ఉచిత సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శావాల్యపురం మాజీ జెడ్.పి. టి. సి. మల్లవరపు రవికుమార్ మాట్లాడుతూ సేవా దృక్పథంతో దాతలు శివ మణికంఠ ఫ్యాన్సీ అండ్ బుక్ స్టోర్ వినుకొండ వారు పలకల అందించారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంఘం ఉపాధ్యక్షుడు పెద్దిటీ కోటి, కమిటీ సభ్యులు కవలకుంట్ల ఆనందరావు, అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత ఎనుముల నాగేశ్వరరావు, స్కూల్ ఉపాధ్యాయులు శ్రీదేవి. బీ.జయశ్రీ ,కేబీఎన్. సుశీల, ఏ. వీరాంజనేయులు, డి. నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## అబ్బాస్‌కు ఆర్థిక సాయం



పామర్రు, ప్రజాపాలన ప్రతినిధి ఫిబ్రవరి28: పమిడిముక్కల మండలం, ఆలినఖిపాలెం గ్రామంకు చెందిన తెలుగుదేశం పార్టీ అభిమాని మిర్జా సజనే అబ్బాస్ కు ఆరోగ్యం బాగో లేక విజయవాడ విన్స్ హాస్పిటల్ లో ఉండగా వారిని పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన పామర్రు నియోజకవర్గం టీడీపీ ఇన్ ఛార్జ్ వర్ల కుమార్ రాజా, వారితో పాటు మిర్జా అబ్బాస్ అలీ ,అలినఖిపాలెం గ్రామా నాయకులు పాల్గొన్నారు.

## గన్నవరం విచ్చేసిన భారత ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి ఫిబ్రవరి28: రాష్ట్రంలో నాలుగు రోజుల పర్యటన నిమిత్తం భారత ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు సోమవారం ప్రత్యేక విమానంలో గన్నవరం చేరుకున్నారు. బెంగుళూరు నుండి ఎయిర్ ఫోర్స్ కు చెందిన ప్రత్యేక విమానంలో సోమవారం సాయంత్రం 4.55 ని.లకు. గన్నవరం విమానాశ్రయం చేరుకున్నారు. ఉప రాష్ట్రపతికి రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ శాలువా కప్పి, పుష్ప గుచ్చం అందించి ఘనంగా స్వాగతం పలికారు ఉప రాష్ట్రపతికి స్వాగతం పలికిన వారిలో రాష్ట దేవాదాయ శాఖ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ, మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్, పోలీస్ డిజి సంజయ్, విజయవాడ నగర పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా, జిల్లా కలెక్టర్ జె. నివాస్ , ప్రోటోకాల్ అడిషనల్ డైరెక్టర్ ఎం.బి. వి.శర్మ, విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, బీజేపీ నాయకులు కన్నా లక్ష్మీనారాయణ, ఆర్డీఓ కె.రాజ్యలక్ష్మి , ఎయిర్పోర్ట్ డైరెక్టయిర్ పి. వి.రామారావు, బీజేపీ నాయకులు, అధికారులు, ప్రభృతులు వున్నారు. అనంతరం ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు గన్నవరం నుండి రోడ్డు మార్గంలో ఉంగుటూరు మండలం ఆత్కూరు లోని స్వర్ణభారతి ట్రస్ట్ కు బయలుదేరి వెళ్లారు.

## ఘనంగా టైలర్స్ డే వేడుకలు



కారంపూడి..ఫిబ్రవరి28...ప్రజాపాలన... ప్రతినిధి : పట్టణంలోని స్థానిక చెన్నకేశవ స్వామి దేవాలయంలో పట్టణ మరియు మండల టైలర్స్ యూనియన్ ఆధ్వర్యంలో. టైలర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్ పిటిసి. షేక్ షఫీ .కారంపూడి సర్పంచ్ ప్రమీలా భాయ్ తేజ నాయక్. వైస్ ప్రెసిడెంట్ సూరే అంకారావు. లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ మరియు మండల పరిధిలోని టైలర్స్ డే ఈ సందర్భంగా మిత్రులు అందరూ కలిసి ఒక యూనియన్ లాగా ఉండి కష్టసుఖాలు లోనూ అందరూ కలిసికట్టుగా ఉంటూ అందులోని సభ్యులు ఎలాంటి కష్టాలు వచ్చినా కలిసికట్టుగా ఉంటూ వారికి అర్షికంగా.తోడు నీడ గా ఉంటూ నలుగురికి ఆదర్శప్రాయంగా .నిలుస్తున్న .మిత్రులకు .ప్రభుత్వం తరుపున అన్నీ విధాలుగా ఆదుకుంటామని ఈ సందర్భంగా వారు తెలిపారు అనంతరం టైలర్స్ డే యూనియన్ రాష్ట్ర మరియు మండల కమిటీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కూడా మాలాంటి పేద కార్మికుల కి కొన్ని మౌలిక సదుపాయాలు కల్పించి కుట్టు మిషన్స్ సామాగ్రి సబ్సిడీలో. మరియు అలాగే టైలరింగ్. షాపులకు విద్యుత్తులో సబ్సిడి. ప్రభుత్వ గుర్తింపు. యూనియన్ సభ్యులకు స్థలము ఇచ్చి ప్రభుత్వం ఇళ్లు నిర్మించి ఇవ్వాలని. ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు షేక్ నజీర్. ఎం వెంకటేశ్వర్లు.కారంపూడి టైలర్స్ యూనియన్ ప్రెసిడెంట్ సయ్యద్ మస్తాన్. వైస్ ప్రెసిడెంట్ జె సత్యనారాయణ. సెక్రటరీ కొండ నాయక్ మరియు అక్బర్ వలి. శీను. అసిన్ వలీ. తదితరులు పాల్గొన్నారు.




కరెన్సీనగర్ నారాయణ స్కూల్‌లో సైన్స్ డే సందర్భంగా సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించిన దశ్యాలు

## నివాళులు అర్పించిన పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్



పామర్రు, ప్రజాపాలన ప్రతినిధి ఫిబ్రవరి28: మండలంలోని పసుమర్రు పంచాయితీ, గంగులవాణి చెరువు గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కోనా యోహాను గుండెపోటుతో స్వర్గస్తులైనారు, వారి భౌతిక కాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్న పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులుకైలే అనిల్ కుమార్కార్యక్రమంలో పాల్గొన్న పామర్రు మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు..

## జాతీయ సైన్సు దినోత్సవ కార్యక్రమం



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి ఫిబ్రవరి28:గొల్లనపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కె.ఎస్ జగదీశ్వరరావు గారి ఆధ్వర్యములో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు జడ్పీటీసీ సభ్యురాలు శ్రీమతి అన్నవరపు ఎలిజబెత్ రాణి గారు ,జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి.గౌసాని గారు,పేరెంట్స్ కమిటీ చైర్మన్ బొడ్డు ప్రసాద్ గారు పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఎలిజబెత్ రాణి గారు,గౌసాని గారు సైన్స్ ల్యాబ్ ను ప్రారంభించారు.అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాలలో సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల సైన్స్ పరికరాలు వారి ప్రతిభకు అద్దం పడుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వ అందించే పథకాలను సద్వినియోగం చేసుకొని చదువులో ఉత్తమ ప్రతిభ కనబరచి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన , వకృత్వ , క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు " అన్నవరపు ప్రకాశం మరియు వీరమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు ద్వారా బహుమతులను అతిధులు చేతులు మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లాకేంద్రం కొరకు కొనసాగుతున్న నిరసన దీక్షలు



నర్సాపురం, ఫిబ్రవరి 28 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురం జిల్లా కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్షా శిబిరంలో 28వ రోజు సోమవారం తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ విభాగం నేతలు మూస్కుడి రవి, కడిమి సంతోష్ కుమార్, కత్తుల శ్యామ్, కడిమి ప్రవీణ్ కుమార్, గల్లా బాబ్జి, డీకాల సుధాకర్, బస్వాని లక్ష్మణరావు, చెట్టుం ప్రసాద్, ఈతకోట చిన్నబాబు సిర్రా చిట్టిబాబు, తెన్నేటి అజయ్ కుమార్, చాట్ల సన్నీబాబు చాట్ల శ్యాంబాబు, రాపాక రాజేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు గరికపాటి జేమ్స్, బాలం శ్రీను, బాలం శివాజీ, మూటూరి చిట్టిబాబు, బాలం ప్రభాకర్, బాలం నాగేశ్వరరావు తదితరులు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. వీరికి పలువురు అఖిలపక్ష జేఏసీ నేతలు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ నేతలు మాట్లాడుతూ నరసాపురంను జిల్లాకేంద్రంగా ప్రకటించాలని కోరుతూ గత 28 రోజులుగా అఖిలపక్షం ఆధ్వర్యంలో నియోజకవర్గం అంతటా నిరసనలు తెలుపుతున్నా ప్రభుత్వం దీనిపై ఇంతవరకు స్పందించకపోవడం శోచనీయమని అన్నారు. మార్చి 2వ తేదీ బుధవారం అన్ని వర్గాల ప్రజలు, ప్రజా సంఘాలు, విద్యాసంస్థల నేతృత్వంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నామని ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయడానికి కార్యాచరణ సిద్ధం చేశామని తెలిపారు. ఈ దీక్షకు మద్దతుగా అఖిలపక్ష జేఏసీ నేతలు మాజీ శాసన మండలి చైర్మన్ ఎం.ఎ షరీఫ్, నెక్కంటి సుబ్బారావు, పొత్తూరి రామరాజు, కోటిపల్లి సురేష్, ఆరేటి మృత్యుంజయరావు, కొప్పాడ రవీంద్రనాథ్, జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, తమ్మిశెట్టి బాబ్జి, సంకు భాస్కరనాయుడు, పొన్నాల నాగబాబు, మల్లాడి మూర్తి, కోటిపల్లి వెంకటేశ్వరరావు, పోలిశెట్టి సాంబ, కంచర్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు.

## గ్రామ రెవెన్యూ సహాయకులకు ప్రభుత్వం కనీస వేతనం రూ.20వేలు ఇవ్వాలి



చిలకలూరిపేట :(ప్రజా పాలన)మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద ఏపీ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం ఆధ్వర్యంలో నేడు 20 వ రోజుకు చేరిన టువంటి నిరసన దీక్షను చిలకలూరిపేట మండలం రైతు సంఘం కార్యదర్శి బోల్లుశంకర్రావు సిపిఎం యడ్లపాడు మండల కార్యదర్శి తోకల కోటేశ్వరరావు ప్రారంభించారు. ఈ శిబిరాన్ని ఉద్దేశించి శంకర్రావు మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న నామమాత్రపు వేతనంతో గ్రామ రెవెన్యూ సహాయకులు జీవితం కొనసాగించడం కష్టమని కనీస వేతనం 20 వేల రూపాయలు ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని కోరారు. గత రెండు సంవత్సరాల నుండి కరోనా కాలంలో నిజ జీవిత వస్తువులు ధరలు పెరిగి వైద్య ఖర్చులు పెరిగి పిల్లలు విద్యా ఖర్చులు పెరిగి జీవనయానం కొనసాగించడం చాలా కష్టమని, ఇటువంటి తప్పని పరిస్థితుల్లో వారి హక్కుల కోసం ఈ నిరసన దీక్షలు జరుగుతున్నాయని, ప్రభుత్వం ప్రజాతంత్ర పద్ధతుల్లో వారితో చర్చలు జరిపి కనీస వేతన చట్టాన్ని అమలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నిరసన సమ్మె చేసి తమ హక్కులు సాధించుకున్నామని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజాతంత్ర పద్ధతుల్లో వారితో చర్చలు జరిపి వారికి న్యాయం చేయకపోతే, రాబోయే రోజుల్లో వారు చేసే అన్ని ఉద్యమాలను రైతు సంఘం తరపున మద్దతు తెలియజేసి వారికి న్యాయం జరిగే వరకు ఉద్యమంలో పాల్గొంటామని అన్నారు. పాలకవర్గాలు వారికి ఇష్టమైన వారికి ప్రభుత్వ సంపద పంపిణీ చేస్తూ కష్టపడే కార్మిక నిరుద్యోగ, సోదరులను ఇబ్బంది పెట్టడం తగదన్నారు.



# హీరోయిన్ కాకపోతే ఆ యాప్ అంతు చూసేదాన్ని!



సోషల్ మీడియాలో శ్రుతిహాసన్ చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఇన్ స్టా..ట్విటర్ ద్వారా అభిమానులకు టచ్ లో ఉంటుంది. సినిమా విషయాలతో పాటు..వ్యక్తిగత విషయాల్ని సైతం షేర్ చేస్తుంటుంది. తండ్రి కమల్ హాసన్ లానే సాంకేతికంగాను ఎక్కువ విషయాలు తెలుసుకోవడానికి ఆరాటపడుతుంది.వీలైనంత అడ్వాన్స్ డ్ గా ఉండటానికి ప్రయత్నిస్తుంది. అయితే ఈ బ్యూటీ హీరోయిన్ అవ్వడం వల్ల ఓ యాప్ బ్రతికి బట్టకట్టింది. లేదంటే ఆ యాప్ సంగతేంటో తెల్చేసేదాన్ని అని శ్రుతిహాసన్ అంటోంది. ఇంతకీ ఆ యాప్ ఏంటి? ఆ యాప్ పై శ్రుతి హాసన్ అంతగా ఎందుకు ఆసక్తి చూపిస్తుందో తెలియాలంటే అసలు సంగతి లోకి వెళ్లాల్సిందే.అదే డేటింగ్ యాప్స్ . ఈ యాప్ పీచర్స్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. పెళ్లికాని యువతీ..యువకులు ఈ యాప్ ని ఓ రేంజ్ లో వినియోగిస్తున్నారు. తమ సరదాలన్నింటిని డేటింగ్ యాప్స్ తీరుస్తున్నాయి. కొందరికి మంచి టైంపాస్ యాప్ కూడా.అయితే అన్ని యాప్ లని విచ్చలవిడిగా వినియోగిస్తున్నా..శ్రుతి హాసన్ డేటింగ్ యాప్ ని మాత్రం వాడలేకపోతుందిట. తన స్నేహితులు డేటింగ్ యాప్ ని వాడుతున్నారు. ఎడమ..కుడివైపులకు స్పైప్ చేస్తూ..వ్యక్తుల్ని తిరసర్కించడం..అంగీకరించడం చేస్తున్నారు. బ్లయిండ్ డేట్స్ కూడా వెళ్తున్నారు. కానీ నేను మాత్రం ఆ పనిచేయలేకపోతున్నా.నేను సెలబ్రిటీని కావడం వల్ల ఇన్ని తిప్పలు వచ్చాయి. లేదంటే నేను కూడా వాళ్లలా ఎంచక్కా అన్నిరకాల మూవ్ మెంట్స్ ఆస్వాదించేదాన్ని. హీరోయిన్ గా పెద్దగా ఫేమస్ కాకపోయినా డేటింగ్ యాప్ ని వాడేదాన్ని . కానీ నేను ఇలాంటి యాప్ ల్లోకి ఎంటర్ అయితే ఎలా ఉంటుందో కూడా తెలుసు.అందుకే ధైర్యం చేయలేకపోతున్నా. అయితే ఇలాంటి యాప్ ల్ని కొంత వరకే పరిమితం చేస్తా. తొలుత నమ్మను. కేవలం టైంపాస్ కోసమే వినియోగించేదాన్ని. అయినా ఓసారి ఫేక్ అకౌంట్ పెట్టి ట్రై చేస్తానని తెలిపింది.ఇక శ్రుతిహాసన్ సినిమాల విషయానికి వస్తే నటిగా ఫుల్ బిజీగా ఉంది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సరసన సలార్ లో నటిస్తోంది. శ్రుతిహాసన్ తొలి పాన్ ఇండియా చిత్రమిది. ఇప్పటికే ఆమె పార్ట్ చిత్రీకరణ కూడా పూర్తిచేసింది.భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ లో శ్రుతి మార్క్ పెర్ఫార్మెన్స్ తో ఆకట్టుకుంటుందని యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. అలాగే మరోవైపు నటసింహ బాలకృష్ణ కథానాయకుడిగా గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రంలో శ్రుతిహాసన్ హీరోయిన్ గా నటిస్తోంది. సీనియర్ హీరో అయిన బాలయ్య సరసన శ్రుతి కమిట్ మెంట్ ఒకింత ఆశ్చర్యానికి గురిచేసే అంశమే.ఇంకా కోలీవుడ్ లో మరో రెండు ..మూడు చిత్రాలకు సంతకం చేసింది. బాలీవుడ్ లోనూ బిజీ అయ్యే ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే హిందీలో కొన్ని సినిమాలు చేసిన సంగతి తెలిసిందే.

## సంపత్ నందితో బాలయ్య సినిమా.. నిజమేనా ?



డైరెక్టర్ సంపత్ నంది బాలయ్యతో సినిమా చేయాలని ప్రయత్నిస్తున్నట్లు గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. బాలయ్యకి సంపత్ నంది ఓ కథ చెప్పాడని బాలయ్య కథ నచ్చి సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని తాజాగా కొత్త రూమర్స్ వినిపిస్తున్నాయి. మరి ఈ రూమర్స్ లో వాస్తవం ఎంత ఉందనేది ఇంకా క్లారిటీ లేదు. కాకపోతే నిర్మాత సి.కళ్యాణ్, బాలయ్య హీరోగా ఒక సినిమా చేయడానికి ప్రస్తుతం కసరత్తులు చేస్తున్నాడు.డైరెక్టర్ 'సంపత్ నంది'ను బాలయ్య దగ్గరకు పంపింది మిర్యాల సి.కళ్యాణే అని టాక్ నడుస్తోంది. మరి బాలయ్య ఇమేజ్ కోసం సంపత్ నంది ఎలాంటి కథ రాశాడో చూడాలి. అన్నట్టు ఆ మధ్య సంపత్ నంది రవితేజతో సినిమా చేయబోతున్నట్లు కూడా వార్తలు వచ్చాయి. అయితే, బాలయ్య అయితేనే తాను రాసుకున్న కథకు పూర్తి న్యాయం జరుగుతుందని సంపత్ నంది ఫీల్ అవుతున్నాడని తెలుస్తోంది.

# ప్రభాస్ డైరెక్టర్ కి పవన్ బంపర్ ఆఫర్ ఇచ్చారా?



ఈ శక్రవారం ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన భీమ్లానాయక్ సంచలనాలు సృష్టిస్తోంది. విడుదలైన మొదటిరోజు మొదటి ఆటతో బ్లాక్ బస్టర్ హిట్ టాక్ ని సొంతం చేసుకని ప్రపంచ వ్యాప్తంగా రికార్డు స్థాయి వసూళ్లని రాబడుతోంది. ఊహించని విధంగా పవన్ హైవోల్టేజ్ పాత్రలో నటించడం తో ఈ మూవీ థియేటర్ల వద్ద ఫ్యాన్స్ జాతర మొదలైంది.'వకీల్ సాబ్' వంటి స్మాషింగ్ హిట్ తరువాత పవన్ నటించిన సినిమా కావడంతో ఈ మూవీపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఆ అంచనాలకు ఏమాత్రం తగ్గని స్థాయిలో సినిమా వుండటంతో అభిమానులు ప్రేక్షకులు ఈ చిత్రానకి బ్రహ్మరథం పడుతున్నారు.మలయాళ హిట్ ఫిల్మ్ అయ్యప్పనుమ్ కోషియు ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రాన్ని యంగ్ డైరెక్టర్ సాగర్ కె. చంద్ర తెరకెక్కించారు. సితార ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై సూర్యదేవర నాగవంశీ నిర్మించిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీని క్రియేట్ చేస్తోంది.ఈ మూవీ అందించిన సక్సెస్ జోష్ లో వున్న పవన్ కల్యాణ్ తాజాగా మరో రీమేక్ కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారని తెలిసింది. ఇప్పటికే బ్యాక్ టు బ్యాక్ భారీ లైనప్ తో వున్న పవర్ స్టార్ పవన్ కల్యాణ్ మరో రెండు రీమేక్ లని లైన్ లో పెట్టారట.ఇప్పటికే రీమేక్ లతో వకీల్ సాబ్ భీమ్లానాయక్ వంటి బ్లాక్ బస్టర్ లని సొంతం చేసుకున్న పవన్ కల్యాణ్ అదే ఊపులో మరో రెండు రీమేక్ లకు సై అంటూ సైరన్ ఊదేశారట. తమిళంలో సముద్రఖని నటించిన తెరకెక్కించిన చిత్రం వినోదాయ సితం.ఈ మూవీ విమర్శకుల ప్రశంసలతో పాటు భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ మూవీ రీమేక్ ని చేయడానికి పవన్ కల్యాణ్ ఓకే చెప్పేశారు. ఇప్పటికే ఈ మూవీ రీమేక్ హక్కుల్ని సొంతం చేసుకుని దీని బాధ్యతల్ని త్రివిక్రమ్ కి అప్పగించారట.తాజాగా మరో తమిళ సినిమా రీమేక్ కి ఓకే చెప్పారని తెలిసింది. విజయ్ హీరోగా నటించిన థేరీ. ఈ మూవీని ఇప్పటికే తెలుగులో పోలీసోడు పేరుతో దిల్ రాజు డబ్బింగ్ చేసి రిలీజ్ చేశారు. ఇదే చిత్రాన్ని త్వరలో రీమేక్ చేయబోతున్నారట. ఇందులో నటించడానికి పవన్ కల్యాణ్ ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా తెలుస్తోంది.ఈ రీమేక్ కి ప్రభాస్ డైరెక్టర్ సుజీత్ దర్శకత్వం వహించబోతున్నాడు. సాహో తరువాత మరో చిత్రాన్ని చేయని సుజీత్ కు ఇది నిజంగా బంపర్ ఆఫరే అంటున్నాయి ఇండస్ట్రీ వర్గాలు.భారీ స్థాయిలో తెరపైకి రానున్న ఈ చిత్రాన్ని స్టార్ ప్రొడ్యూసర్ డీవీవీ దానయ్య నిర్మించబోతున్నారు. ఇప్పటికే రీమేక్ స్క్రిప్ట్ కి సంబంధించిన మార్పులు . చేర్పులు జరుగుతున్నాయని హరి హర వీరమల్లు హరీష్ శంకర్ భవదీయుడు భగత్సింగ్ చిత్రాలు పూర్తి చేసిన తరువాతే పవన్ థేరీ రీమేక్ ని సెట్స్ పైకి తీసుకురావాలనుకుంటున్నారని తెలిసింది. ఇందులో నటించే హీరోయిన్ లు ఎవరు? .. తెలుగులో పవన్ ఇమేక్ కు తగ్గట్టుగా ఎలాంటి మార్పులు చేస్తున్నారన్నది తెలియాలంటే మరి కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

# ఒక్కటి తగ్గింది పూజ... మహేష్ ఫ్యాన్స్ ఫైర్



హాట్ బ్యూటీ పూజా హెగ్డే ను సూపర్ స్టార్ మహేష్ బాబు అభిమానులు ట్రోల్ చేస్తున్నారు. పూజా తాజాగా చేసిన వ్యాఖ్యలు మహేష్ బాబును అగౌరవ పర్చే విధంగా ఉన్నాయంటూ వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వయసు లో పెద్ద.. స్టార్ డమ్ లో సూపర్ స్టార్ అయిన మహేష్ బాబు విషయంలో పూజా హెగ్డే వ్యవహరించిన తీరు మరియు ఉపయోగించిన భాష ఏమాత్రం సమంజసం గా లేదని మహేష్ అభిమానులు ఆమెను ట్రోల్ చేస్తున్నారు.సూపర్ స్టార్ మహేష్ బాబు ను గౌరవం లేకుండా సంబోధించింది అంటూ అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఈ విషయమై పెద్ద ఎత్తున చర్చనీయాంశం అవుతోంది. అసలు విషయం ఏంటీ అంటే ఇటీవల ఒక సందర్భంగా పూజా హెగ్డే స్పందిస్తూ.. ప్రస్తుతం నేను మహేష్ బాబు తో ఒక సినిమాను చేస్తున్నాను.. అది గతంలోనే ప్రకటించడం జరిగిందని వ్యాఖ్యలు చేసింది.మహేష్ బాబు ను హీరోయిన్ పూజా హెగ్డే కనీసం గౌరవం లేకుండా మాట్లాడటం ఏమాత్రం బాగాలేదు. సర్ అని లేదా గారు అని మహేష్ బాబును ప్రతి ఒక్కరు గౌరవిస్తారు. కాని పూజా హెగ్డే మాత్రం ఏక వచనంతో మహేష్ తో సినిమా చేస్తున్నాను అన్నట్లుగా పేర్కొనడం ఆమె తల బిరుసుకు నిదర్శణం అన్నట్లుగా అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పూజా హెగ్డే ఇండస్ట్రీలో పెద్దలను స్టార్స్ ను గౌరవించడం నేర్చుకోవాలంటూ అంతా సూచిస్తున్నారు.పూజా హెగ్డే విషయంలో ప్రస్తుతం జరుగుతున్న చర్చ పై ఆమె అభిమానులు రియాక్ట్ అవుతున్నారు. చిన్న విషయాన్ని ఎందుకు పెద్దగా చేసే ప్రయత్నం చేస్తున్నారంటూ వారు ఆమెకు మద్దతుగా నిలుస్తున్నారు. పెద్ద ఎత్తున పూజా హెగ్డేకు దక్కుతున్న అభిమానం మరియు స్టార్ డమ్ ను కొందరు తట్టుకోలేక యాంటీ ఫ్యాన్స్ ఇలా చేస్తున్నారంటూ వారు కొత్త వాదన మొదలు పెట్టారు. మొత్తానికి వ్యవహారం హాట్ టాపిక్ అయ్యింది.ఇక మహేష్ బాబు కు జోడీగా నటించబోతున్న పూజా హెగ్డే ప్రస్తుతం బాలీవుడ్ లో ఒక సినిమా లో నటిస్తుంది. తమిళంలో ఈమె విజయ్ తో కలిసి నటించిన బీస్ట్ సినిమా విడుదలకు సిద్దంగా ఉంది. మరో వైపు రాధేశ్యామ్ తో ఈమె త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. బీస్ట్ మరియు రాధేశ్యామ్ సినిమాలు రెండు కూడా సక్సెస్ అయితే ఈమె కెరీర్ మరో అయిదు సంవత్సరాల పాటు టాప్ రేంజ్ లోనే దూసుకు పోయే అవకాశం ఉంటుంది. మహేష్ బాబు.. త్రివిక్రమ్ ల కాంబోలో నటించబోతున్న పూజా హెగ్డే పాత్ర గురించి అధికారిక క్లారిటీ రావాల్సి ఉంది.

# 'జనగణమన'కి అన్ లిమిటెడ్ బడ్జెట్ కేటాయిస్తున్నారా?




సూపర్ స్టార్ మహేష్ తో డ్యాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాధ్ జనగణమన చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించాలని భావించారు. కానీ ఈ ప్రాజెక్ట్ విషయంలో ఎందుకో ఇద్దరి మధ్య సింక్ కుదర్లేదు. మహేష్ స్టార్ డమ్ కావొచ్చు..పూరి పరాజయాలు వెనక్కి లాగిపెట్టి ఉండొచ్చు..లేక ఇతర అంశాలేవైనా రీజన్స్ అయిండొచ్చు. దీంతో మహేష్ అనే ఆలోచనని పూరి పూర్తిగా తొలగించి ఆ ప్రాజెక్ట్ లోకి రౌడీబోయ్ విజయ్ దేవరకొండని తీసుకొచ్చారు. మహేష్ తో కాదు..విజయ్ తో కొట్టి చూపిస్తానన్న కసితో పూరి పనిచస్తున్నారు. ఇప్పటికే విజయ్ కి ఫైనల్ వెర్షన్ స్క్రిప్ట్ కూడా వినిపించి లాక్ చేసారు.లైగర్ తో పూరి-విజయ్ పాలు నీళ్లలా కలిసిపోవడం జనగణమనకి కలిసొచ్చింది. విజయ్ పాన్ ఇండియా ఇమేజ్..పూరి ట్యాలెంట్ కలిస్తే మరో సూపర్ స్టార్ ని ఎందుకు రెడీ చేయాలేనిన పూరి విజయ్ తోనే బరిలోకి దిగుతున్నారు. లైగర్ చిత్రీకరణ సమయంలో విజయ్ ని పూర్తిగా స్టడీ చేసారు పూరి. జనగణమనకి బెస్ట్ అవుట్ పుట్ ఇవ్వగల స్టార్ అని డిసైడ్ రంగంలోకి దిగుతున్నారు. ఈ చిత్రాన్ని పూరినే స్వయంగా నిర్మిస్తున్నారు. అయితే పూరి కేటాయించిన బడ్జెట్ సరిపోదు. అంతకు మించి బడ్జెట్ పెట్టి తీయాల్సిన కథ. విజువల్ గానూ అద్భుతంగా హైలైట్ చేయాలి.అందుకే ఈ ప్రాజెక్ట్ లో బాలీవుడ్ నిర్మాత కరణ్ జోహార్ ని కూడా భాగం చేస్తున్నారు. వీటన్నింటికి మించి విజయ్ ఇప్పటివరకూ భారీ బడ్జెట్ చిత్రాలేవి చేయలేదు. విజయ్ ఇమేజ్ ని బట్టి పరిమిత బడ్జెట్ లోనే నిర్మాణం జరిగింది. వాటి పలితాలు నిర్మాతల పాలిట కోట్ల కనక వర్షం కురిపించాయి. ఆ రకంగా విజయ్ క్రేజ్ ని వాడుకుని నిర్మాతలు లాభపడ్డారు తప్ప! విజయ్ ఇమేజ్ ని మించి ఖర్చు చేయలేదు. అయితే ఇప్పుడా అంశాన్ని పూరి జనగణమన తో బ్రేక్ చేస్తున్నట్లు ముంబై సోర్సెస్ చెబుతున్నాయి. స్క్రిప్ట్ సహా విజయ్ ఇమేజ్ ని అమాంతం పెంచేలా భారీ బడ్జెట్ ని కేటాయిస్తున్నట్లు టాక్ వనిపిస్తోంది.సాధారణంగా పూరి ఓవర్ బడ్జెట్ స్క్రిప్ట్ లు ఎప్పుడూ సిద్దం చేయరు. సెట్స్ కూడా పెద్దగా ఉండవు. నేచురల్ లొకేషన్స్ లోనే షూట్ చేస్తారు. కేవలం అవసరం మేర పాటలకు మాత్రమే సెట్స్ వేస్తారు. కానీ జనగణమన విషయంలో మాత్రం వాటిని ఓవర్ కమ్ చేస్తారనే టాక్ వినిపిస్తోంది. ఏది ఏమైనా ఈ ప్రాజెక్ట్ విషయంలో పూరి చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు కనిపిస్తోంది. ఈ సినిమా స్క్రిప్ట్ సిద్దం చేయడానికి కూడా పూరి కొన్ని నెలలు పాటు కేటాయించారు. ఏప్రిల్ లో ఈ ప్రాజెక్ట్ పట్టాలెక్కనుందని సమాచారం. ఇటీవలే లైగర్ చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం పూరి అండ్ టీమ్ ఆ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో నిమగ్నమైంది. సమ్మర్ కానుకగా చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకున్నారు. ఈ సినిమా సక్సెస్ కూడా చాలా కీలకం. ఈ సినిమా ఫలితం జనగణమనకి చాలా కీలకం. కొత్త ప్రాజెక్ట్ పై అంచనాలు పెంచాలన్నా? తగ్గించాలన్నా లైగర్ సీక్సెస్ కీరోల్ పోషిస్తుంది.

## ఆయన మార్క్ అద్భుతంగా అనిపిస్తోంది: కీర్తి సురేశ్



హీరో శర్వానంద్, రష్మిక మందన్న హీరోహీరోయిన్లుగా తిరుమల కిషోర్ దర్శకత్వంలో రాబోతున్న సినిమా "ఆడవాళ్లు మీకు జోహార్లు". కుష్బూ, రాధికా శరత్ కుమార్, ఊర్వశీ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని మార్చి 4వ తేదీన విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది. ఈ క్రమంలో చిత్రబృందం ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించారు. ఈ వేడుకకు కీర్తి సురేశ్, సాయి పల్లవి ముఖ్య అతిథిలుగా వచ్చారు.కాగా ఈ సందర్భంగా కీర్తి సురేశ్ మాట్లాడుతూ.. "కిశోర్ దర్శకత్వంలోనే నా ఫస్ట్ సినిమా నేను శైలజ వచ్చింది. కిషోర్ తిరుమల గారు రాసే కథలు, వేసే పంచ్ లు చాలా బాగుంటాయి. ఎంతో అద్భుతంగా అనిపిస్తాయి. ఆయన చేసిన సినిమాలో టైటిల్ క్రెడిట్స్ లో ఆయన పేరు లేకపోయినా.. ఈ సినిమా కిశోర్ తిరుమలది అని చెప్పొచ్చు. అంతలా తనదైన మార్క్ ను చూపిస్తారు కిషోర్ తిరుమల' అని చెప్పుకొచ్చింది కీర్తి సురేశ్.







Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com